



19వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 27 జనవరి 2026 పేజీలు 19


## జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపటకు

# అందరి సహకారం అవసరం





- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- కలెక్టరేట్‌లో అంగరంగవైభవంగా రిపబ్లిక్ డే వేడుకలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 26):** జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం ఎంతైనా అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా లు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారిధ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామన్నారు. ప్రజా పాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయము సమాన అవకాశాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆడపడుచులు ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 5 కోట్ల 15 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు 849 కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు. రైతు బీమా ద్వారా మరణించిన రైతులకు 5 లక్షల చొప్పున 367 కోట్ల రూపాయలను నామిని ఖాతాల్లో జమ్మ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలు 265269 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 12863 గృహాలు నిర్మించుకోవడానికి ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద జిల్లాలో 19888 కుటుంబాలకు 12 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గృహ జ్యోతి కింద 142932 కుటుంబాలకు 70 కోట్ల 44 లక్షల సబ్సిడీని ప్రభుత్వ అందజేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 119735 మంది లబ్ధి చేకూరుతుందని ఇప్పటికీ ప్రభుత్వం 10.40 కోట్ల రూపాయల సబ్సిడీ అందించిందని నేను తెలిపారు. జిల్లాలో నూతనంగా 43589 కొత్త రేషన్ కార్డు జారీ చేసి 162000 యూనిట్లకు అదనపుడేసిన మంజూరు చేయడం జరిగిందని, 284607 ఆహార భద్రత కార్డులలో 9709656 యూనిట్ల గాను ప్రతి మాసము 5826 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వానాకాలంలో 16865 రైతుల నుండి 87734 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించి 209 కోట్ల రూపాయలను

మిగతా 3లో



# పారిశ్రామిక కేంద్రంగా రంగారెడ్డి జిల్లా

- హైటెక్ సిటీకి ధీటుగా ఫ్యూచర్ సిటీ
- రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు
- రెండు దశలో మూసీ నది ప్రక్షాళన
- జిల్లాలో ఆరు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్
- జిల్లా అభివృద్ధికి ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (జనవరి 26) : హైటెక్ సిటీకి ధీటుగా ఫ్యూచర్ సిటీ ఏర్పాటవుతుందని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంకా పటిష్టంగా అమలు చేసేందుకు అంకితభావంతో, నీతి నిజాయితీతో, నిస్వార్థంగా, పారదర్శకంగా పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోసిస్తూ ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. హైదరాబాద్‌కు ఆనుకుని ఉండటం, మెరుగైన మౌళిక సదుపాయాలు, నైపుణ్యంగల మానవ వనరుల లభ్యత వల్ల మన జిల్లా పరిశ్రమలకు అత్యంత అనుకూలంగా ఉందని తెలిపారు. టీజీఐపాస్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 4,154 పరిశ్రమలను, 69,510 కోట్ల పెట్టుబడులతో స్థాపించబడి 8 లక్షల 17 వేల 654 మందికి ఉపాధి కల్పిండం జరిగిందన్నారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ కోసం 52025-26 సంవత్సరానికి 102 మోటరైజుడ్ వెహికళ్లు,

మిగతా 3లో





# షాబాద్ మండల అధికారులకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డుల ప్రదనం





షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 26) ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న అధికారులను ప్రోత్సహించే దిశగా రంగారెడ్డి జిల్లా యంత్రాంగం ముందడుగు వేసింది. షాబాద్ మండలంలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా అవార్డుల ప్రదానం జరిగింది. షాబాద్ మండల తహసీల్దార్ ఎండి. అన్వర్, ఎంపీడీవో అపర్ణలు తమ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించినందుకు గాను ఈ అవార్డులు అందుకున్నారు. భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో వారి కృషిని గుర్తిస్తూ జిల్లా యంత్రాంగం ఈ గౌరవాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ... ప్రజా సేవే పరమావధిగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు నేరుగా సేవలందించే అధికారులు మరింత చురుకుగా, పారదర్శకంగా పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న తహసీల్దార్ ఎండి. అన్వర్, ఎంపీడీవో అపర్ణలు మాట్లాడుతూ... తమ సేవలను గుర్తించి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత నిబద్ధతతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. కార్యక్రమం సానుకూల వాతావరణంలో సాగి అధికారులకు మరింత ఉత్సాహాన్ని కలిగించింది.

## నవజ్యోతి యువజన సంఘం ఆద్వర్యంలో గణతంత్ర వేడుకలు





మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 26)ః మణికొండ డివిజన్‌లోని నవజ్యోతి యువజన సంఘం, సంఘం భవనం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం మణికొండ ప్రీమియర్ లీగ్ 29 చాంపియన్‌షిప్ పోటలు నిర్వహించి క్రికెట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించి మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి గెలిచిన వారికి 10వేలు మొదటి బహుమతి, 5 వేలు రెండోవ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిరేగుల కమలాకర్ రెడ్డి లంచ్ ఆరంజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ ప్రముఖులు నవజ్యోతి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకం ఆవిష్కరించిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 26):మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలో పలు ప్రాంతాలలో గల బాలాపూర్, బడంగ్‌పేట్, నాదర్గుల్ డివిజన్లలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఆయా ప్రాంతాల్లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని, త్రివర్ణ పతాకాన్ని ఆకాశంలో రెపరెపలాడిందని కొనియాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ రూపకల్పన కోసం అనేక మంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, లోతైన అధ్యయనం చేసిన అనంతరం భారత రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరినీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించేందుకు, స్వాతంత్ర పోరాట ఆశయాలను నెరవేర్చేందుకు రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు
తెలిపారు.అదేవిధంగా స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర సమరయోధులు, పోరాట యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 26) షాబాద్ మండల కేంద్రంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, యువజన సంఘాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంగ్లేయుల పాలన నుండి స్వాతంత్రం పొందిన తర్వాత 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు తెలిపారు.

## విద్యార్థుల కోసం ఎల్ఈడి స్క్రీన్ బహుకరణ

**- గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా - గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య**




షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26)షాబాద్ మండల పరిధిలోని సంకెపల్లి గూడ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య విద్యార్థులు ఆన్లైన్ లో పాఠాలు వినడం కోసం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఎల్ఈడి స్క్రీన్ బహుమానంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు ఎదగడం కోసం, భవిష్యత్తులో వారు వచ్చే తరాల వారికి మార్గదర్శకంగా ఉండడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) : మహానీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ కుమార్ అన్నారు. 77వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున గణతంత్ర్య దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. బాబా సాహేబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహానీయుల అడుగుజాడల్లో నడిచి వారి కళలాను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, సోసైటీ మాజీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు దేవర సమతావెంకట్‌రెడ్డి, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, అంబేద్కర్ సంఘం సభ్యులు గజ్జెల రాంచంద్రయ్య, బురాన్ రాజు, మద్దెల చింటు, మద్దెల జంగయ్య, మద్దెల శ్రీనివాస్, బురాన్ నరేష్, సున్నపు రమేష్, వెంకటేష్, అజయ్, ప్రవీణ్, సురేష్, ప్రవీణ్, గోపాల్, మహేష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## మీర్ పేట్ మహనీయుల చౌరస్తాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 26):
మీర్ పేట్ మహనీయుల చౌరస్తాలో బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో, దాసరి బాబు అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీర్ పేట్ సీఐ శంకర్ నాయక్ , ఎస్ఐ రాజాశేఖర్ గౌడ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ, జాతీయ సమైక్యత, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పల్లె జంగయ్య గౌడ్, చందర్, బీసీడబ్ల్యూ నాయకులు దాసరి నర్సింహ, మల్లికార్జున్, వెంకయ్య, శంకరయ్య గౌడ్, సీఐటీయూ నాయకులు లక్ష్మా రెడ్డి, జపాల జంగయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు దాసరి అరవింద్, జీహెచ్ఎంసీ సూపర్‌వైజర్లు బాలకృష్ణ, రాజ్ రెడ్డి, కమలమ్మ, అరుణ తదితరులు పాల్గొని వేడుకలకు విశేషంగా తోడ్పడ్డారు.
జాతీయ గీతాలాపనతో ప్రారంభమైన ఈ వేడుకలు, గణతంత్ర దినోత్సవ ఆత్మస్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉత్సాహంగా కొనసాగాయి.

# పారిశ్రామిక కేంద్రంగా రంగారెడ్డి జిల్లా

**మొదటిపేజీ తరువాయి...**

31 బ్యాటరీ వీల్ చైర్లు, 41 ట్రై సైకిళ్లు, 33 లాప్‌టాప్‌లు, 51 క్రచర్లు, 51 వాకింగ్ స్టిక్స్ వంటి ఉపకరణాలను అందజేయడం జరిగిందని తెలిపారు.

ఫ్యూచర్ సిటీ దేశంలోనే మొదటిదని, నెట్ జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ అన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ హైవేల మధ్య కొన్ని వేల ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్, సికింద్రాబాద్, హైటెక్ సిటీలకు ధీటుగా ఈ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఏఐ సిటీ, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్ హెల్త్ సిటీల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని చెప్పారు. ఇందుకోసం ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

**ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమీషనరేట్..**

ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని వేగంగా నగరీకరణ, అంతర్జాతీయ పెట్టుబడులు, ఐటీ ఇండస్ట్రీయల్ హబ్‌లు, శాంతి భద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ, ఆధునిక నేరాల నివారణకు అనుగుణంగా ప్రత్యేకంగా నాలుగో పోలీస్‌మిషనరేట్‌గా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనరేట్‌ను జిల్లాలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పోలీసు కమిషనరేట్ల పునర్వవస్థీకరణలో భాగంగా ఏర్పడిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనరేట్ ద్వారా ప్రజా భద్రత మరింత మెగురుగుపడిందని తెలిపారు.

**రేడియల్ రోడ్లు..**

హైదరాబాద్ నగర కేంద్రం నుంచి వివిధ జిల్లాలను కలుపుతూ, పారిశ్రామిక, ఐటీ, లాజిస్టిక్స్ హబ్‌కు వేగవంతమైన రోడ్డు కనెక్టివిటీకి ప్రాధాన్యతను ఇస్తూ రేడియల్ రోడ్లను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ రేడియల్ రోడ్లను ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్ఆర్) లను అనుసంధానిస్తూ నిర్మించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిగా 300 అడుగుల వెడల్పు, రూ.4 వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ కొత్త గ్రీన్ ఫీల్డ్ రోడ్డు రావిర్యాల ఓఆర్ఆర్ ఇంటర్ ఛేంజ్ నుండి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామం మధ్య 41.5 కిలో మీటర్ల పొడవునా నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ




రోడ్డు హైదరాబాద్ మహానగరంతో పాటు ఫ్యూచర్ సిటీ మధ్య ప్రాంతీయ కనెక్టివిటీని గణనీయంగా మెరుగుపరుస్తుందని తెలిపారు. రేడియల్ రోడ్డు బుద్వేల్ నుండి నాచారం వరకు భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోడ్డు వల్ల బుద్వేల్ నుండి నాచారం మధ్య ఉన్న షాబాద్, కొందుర్గు, చౌదరిగూడెం వంటి మండలాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు.

**రెండు దశలో మూసీ నది ప్రక్షాళన..**

మూసీ నది ప్రక్షాళన, పునరుజ్జీవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి రెండు దశల్లో ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మొదటి దశలో హిమాయత్ సాగర్ బాపుఘాట్ వరకు, ఉస్మాన్ సాగర్ నుంచి బాపు ఘాట్ వరకు మూసీ నది సుందరీకరణ జరగనుందన్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు చెప్పారు. చెక్ డ్యాంల నిర్మాణం, బోటింగ్‌ల ఏర్పాట్లు, సుందరీకరణపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు.

**యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్..**

పేద, ధనిక అనే బేధభావం లేకుండా అందరికీ సమాన విద్యావకాశాలు దక్కితేనే అంతరాలు లేని సమసమాజం రూపుదిద్దుకుంటుందన్నారు. అన్ని వర్గాల పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యాప్రమాణాలతో విద్యనందించే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలో 6 నియోజకవర్గాల్లో స్కూళ్ల నిర్మాణాలు జరగనున్నట్లు చెప్పారు.

**అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్..**

తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యంలో భాగంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వృత్తి విద్యా కోర్సుల్లో విద్యనభ్యసించేవిద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా ప్రభుత్వం అభివృద్ధి చేసిందని తెలిపారు. జిల్లాలో కందుకూరు మండలం పంజగూడలో ఏటీసీ నిర్మాణం పూర్తికాగా ఫరూక్‌నగర్ మండలం మెగిలిగిద్దలో ఏటీసీ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

**శకటాల ప్రదర్శన..**

ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా ప్రవేశ పెడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు శకటాల ప్రదర్శన చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వ్యవసాయ, ఉద్యానవన, విద్యా, వైద్యం తదితర శాఖల ద్వారా నిర్వహించిన శకటాల ప్రదర్శన అక్కడున్న వారిని ఆకట్టుకున్నాయి.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాల్మాకుల ఎంజేపి స్కూల్ విద్యార్థులు గల్లు గల్లు గల్లు డోడెడ్ల బండి సాంగ్‌పై చేసిన నృత్యం అలరించింది. మహేశ్వరం మండలంలోని భాష్యం స్కూల్ విద్యార్థులు నిర్వహించిన జై జవాన్ జై కిసాన్, ఆర్మీ సాంగ్, ఆమనగల్లులోని కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు బోనాల నృత్యం ఆకట్టుకుంది. సాహెబ్‌నగర్‌లోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఆపరేషన్ సింధూరపై నృత్యం చేయగా, తుక్కుగూడ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు బంజార నృత్యం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. ఎద నిఐండా దేశ భక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు.

**దివ్యాంగులకు లాప్‌టాప్‌లు..**

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దివ్యాంగులకు టాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, చెవి మిషన్లు, చేనేత రుణమాఫీ పథకం కింద రూ.82,51,257 చెక్కును చేనేత కార్మికులకు అందజేశారు. అలాగే జిల్లా మహిళా సమాఖ్యకు రూ.797,21,00,000 చెక్కును కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**227మంది ఉద్యోగులకు అవార్డులు..**

జిల్లాలో ఉత్తమ సేవలందించిన 227 మంది ఉద్యోగులకు అవార్డులను అందజేశారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అందులో జిల్లా స్థాయిలో 8 మంది అధికారులు, 4గురు ఆర్డీవోలు, 5 మంది తహసీల్దార్లు, 6 మంది డిప్యూటీ తహసీల్దారు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. 9 మంది సీనియర్ అసిస్టెంట్లు, 19 మంది కలెక్టరేట్/డివిజన్/మండల స్థాయి అధికారులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని 15 మంది, సరూర్‌నగర్ ఎక్సైజ్ పరిధిలో ఒక్కరు. శంషాబాద్ పరిధిలో ఇద్దరు అధికారులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. రవాణాశాఖలో 5, జడ్పీలో 4, మండల పరిషత్‌లో 8,జిల్లా పంచాయతీ శాఖలో 16, డీఆర్‌డీఏలో 17, ఆరోగ్యశాఖలో 8,ఆరోగ్యశ్రీలో ఒక్కరు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. డీసీహెచ్ఎస్‌లో 4, వ్యవసాయశాఖలో 6, హార్టికల్చర్‌లో 1, సీపీవోలో3, విద్యాశాఖలో 5, జిల్లా ట్రెజరీలో 2, ఆర్అండ్‌బిలో 2, మిషన్ భగీరథలో 6, వెటర్నరీలో 5, సరూర్‌రగ్, హయత్‌నగర్ సర్కిల్ విద్యుత్ శాఖలో 4, రాజేంద్రనగర్ సర్కిల్ విద్యుత్ శాఖలో 3, కూకట్‌పల్లి జోన్‌లో 2, డిప్యూటీ డైరెక్టర్‌లో 1, బీసీ వెల్ఫేర్‌లో 3, మైనారిటీలో 1, గిరిజన శాఖలో 1, సంక్షేమశాఖలో 5, సివిల్‌సప్లయ్‌లో 2, డీసీఎస్‌వోలో 2, మార్కెటింగ్ శాఖలో 3, పరిశ్రమల శాఖలో 1, డ్రగ్ అండ్ కంట్రోల్ శాఖలో 1, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ సర్వీసులో 1, మున్సిపల్ శాఖలో 2, జిల్లా సహకార శాకలో 2, మత్స్యశాకలో 2, యువజన శాఖలో 1, ఐఅండ్‌పీఆర్‌లో 1, మైన్స్‌లో 1, భూగర్భజల శాఖలో1, 108లో6, 102లో4, జీవీకే ఈఎమ్ఆర్ఐ (1962)లో3, సాంఘీక సంక్షేమశాఖ రెసిడెన్సియల్ సొసైటీలో 3, అటవీశాఖలో 6, టెక్నికల్ ఎడ్యూకేషన్‌లో 6, బ్యాంకులో 5 మంది అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం అవసరం

**మొదటిపేజీ తరువాయి...**

రైతులు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ నాటికి 16 కోట్ల 25 లక్షలు మార్కెట్ ఫీజు లక్ష్యము నిర్ణయించగా 826.56 లక్షలు మార్కెట్ ఫీజును సాధించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా 47447 మంది రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసి కనీసం మద్దతు ధరను ఆయన అన్నారు. నేషనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ పథకంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఆన్ ఆన్ లైన్ ద్వారా క్రయవిక్రయాలు చేయడానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి 2500 ఎకరాల్లో లక్ష్యానికి గాను ఇప్పటివరకు 453 మంది రైతులు 1356 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 91 లక్షల 38 వేళ్ళ ఖర్చుతో 100% సబ్సిడీతో 1 కోటి 8 లక్షల చేప పిల్లలను 617 చెరువులో వదలడం జరిగింది అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా జిల్లాలో 1062 పాఠశాలలకు గాను 924 పాఠశాలలో 18 కోట్ల 80 లక్షల వ్యయంతో పనులు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 93151 విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి శాఖ ద్వారా 739840 రూపాయలతో 13 బోర్డు డ్రిల్లింగ్ చేయించి బోరు బావులకు కరెంటు పంపుసెట్లను ఉచితంగా అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మైనార్టీ అభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు, ఈద్గా, స్మశాన వాటిక లకు ప్రహరీ గోడ షాది ఖానాలు, చర్చిల మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెవెన్యూ కార్యాలయాలకు రంగులు వేయించి సుందరీకరణ చేయబడిందని అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాల్లో బాత్రూంలో టాయిలెట్ల మరమతులతో పాటు సీలింగ్ ఫ్యాన్లు, వంట సామాగ్రిని సమకూర్చడం జరిగిందని, చలి తీవ్రతం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు స్వెటర్లను అందించడం జరిగినది కలెక్టర్ తెలిపారు. భూభారతి పథకంలో 21581 దరఖాస్తులు వచ్చాయని అందులో 15328 దరఖాస్తులు పరిష్కరించగా 6253 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి కలెక్టర్ తెలిపారు.మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో 1129 అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతిరోజు ఉదయికించిన కోడిగుడ్డు, సంపూర్ణ భోజనం, గర్భిణీ మహిళలు, బాలింతలకు ప్రతిరోజు ఉడికించిన కోడిగుడ్డు, పాలు అందించడం జరుగుతుందని అదేవిధంగా 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు నెలకు సరిపడే బాలామృతం, కోడిగుడ్లను ఇవ్వడం జరుగుతుంది కలెక్టర్ తెలిపారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 12780 సంఘాలకు 43.77 కోటరూపాలు వడ్డీ లోని రుణాలను ఇవ్వడం జరిగిందని అదేవిధంగా 12856 మహిళా సంఘాలకు 658.75 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ ఇచ్చి రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ముందుగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. నిధి ద్వారా 31 కోట్ల రూపాయల



లక్ష్యానికి గాను ఇప్పటివరకు 803 సంఘాలకు 17.71 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. చేత పెన్షన్ ద్వారా 108086 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 26 కోట్ల 75 లక్షల రూపాయలు చెల్లించబడుతున్నాయని ఆయన అన్నారు.జిల్లా పరిధిలో గల అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఈ సంవత్సరం 4 లక్షల 28 వేల మంది అవుట్ పేషెంట్లకు సేవలు అందించడం జరుగుతుందని, 9966 మంది గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రులలో వాస్తవాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా 141418 మంది రోగులకు వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ను ప్రారంభించి 26 మంది క్యాన్సర్ రోగులకు కీమోథెరపీ చేయడం అయ్యిందని, వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా 20 పడకలను కేటాయించి చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అదనంగా కొడంగల్ వైద్య కళాశాల, భవనాల నిర్మాణం కోసం 124.50 కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు జిల్లాలో రోడ్ల విస్తరణతో పాటు వంతెనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అధిక పాల ఉత్పత్తికి గాను 37 లక్షల 50 వేల విలువ గల 10 టన్నుల హైబ్రిడ్ జాతి గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడీపై పంపిణీ చేయబడ్డాయని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఇప్పటివరకు 31695 మంది పేదల చికిత్స నిమిత్తం 86 కోట్ల 29 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం కింద 3 వేల 2 వందల లబ్ధిదారులకు 32 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సహకారంతో అటవీ శాఖ ద్వారా 47.86 నాటినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో పది కోట్ల రూపాయలతో అనంతగిరి కోర్ట్ పల్లి గుట్లపల్లి అంతారం బొమ్రాజ్ పెట్ జాఫర్ పల్లి లలో అర్బన్ పార్కులు మంజూరు చేయడం జరిగిందని వీటిలో అనంతగిరి అర్బన్ పార్క్ పనులు 80% పూర్తి అయ్యాయని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్డు వారోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన, అదేవిధంగా నేరస్థులను పసిగట్టే డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ఎంతగానో ఆకర్షించబడ్డాయి.అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కాలే యాదయ్య, బి.మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు రాజేశ్వరి, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 26): కొందుర్గు మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని సర్పంచ్ చౌడాపూర్ ప్రభాకర్, బాలుర ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, అంగన్‌వాడీ సెంటర్ వద్ద అంగన్‌వాడీ టీచర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు గోపినాథ్, బీసీ బాలుర వసతి గృహం వద్ద వార్డెన్ రఘురాం, మహిళా సమాఖ్యా కార్యాలయం వద్ద సమాఖ్యా అధ్యక్షులు ఎం భారతమ్మ, ఎంపిడీవో కార్యాలయం వద్ద ఎంపిడీవో అనురాధ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల వైద్యాధికారిణి డాక్టర్ అమృత జోసఫ్, బస్టాండ్ ఆవరణలో ఛత్రపతి యువజన సంఘం వారి ఆధ్వర్యంలో, తహాశీల్దార్ కార్యాలయం వద్ద తహాశీల్దార్ ఆజం అలీలు జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల వద్ద సర్పంచులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఎ శ్రీధర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు సి దామోదర్‌రెడ్డి, బి నరేందర్, బి పెంటయ్య, కావలి యాదయ్య, కె మహేందర్, కె రాములు గౌడ్, పురుషోత్తంరెడ్డి, మంగులాల్‌నాయక్, కెకె కృష్ణ, దుర్గని శ్రీను, జంగయ్య, చంద్రశేఖర్, రామస్వామి, రామకృష్ణ, ప్రసాద్, పి వెంకటేశ్వర్‌రెడ్డి, బి శంకర్, మాణయ్య, ప్రభుదాస్, గోపాల్, దర్శన్, నవీన్, శేఖర్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 26)ః భారతదేశ 77వ గణతంత్ర దినొత్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ నాయకుల ఆద్వర్యంలో నెక్నాంపూర్ చౌరస్తాలో ఘనంగా జాతీయ జెండా ఎగువేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సీతారాం దూలిపాళ, సంగం శ్రీకాంత్, ఏర్పుల కుమార్, గుట్టమీది నరేందర్, కుంబగళ్ల ధన్‌రాజ్, అందెలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 26)ః అవోపా మణికొండ మహిళా విభాగం మరియు లేక్షణ స్కూల్ ఆద్వర్యంలో ఘనంగా మణికొండలోని గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఆర్ ఫర్‌యు సయోగ్ ట్రస్టు అధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, సలహ సభ్యులు దిలీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశాన్ని లౌకికంగా గణతంత్రంగా ఏ విధంగా పరిపాలన చేసుకొవాలని ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. తద్వార 1950 జనవరి 26న అమలులోకి తేవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లేక్షన స్కూల్ యాజమాన్యం శ్రావణ్, ప్రిన్సిపల్ మానస, అవోపా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షులు వేణుమాధ వ్, కార్యదర్శి భానుచందర్, మహిళా విభాగం కార్యదర్శి మహాలక్ష్మీ, కోశాధికారి దేవి ప్రియ, భాస్కర్, సాయిరాం, కృష్ణ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# కిషన్‌నగర్‌లో అమ్మవారి ముందున్న గుడి ధ్వంసం..

- దుండగులను కఠినంగా శిక్షించాలి.. బీజేపీ నేతలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన విశ్వహిందూ, బీజేపీ నేతలు..
- సంఘటనా స్థలంలో గ్రామస్థులతో కలిసి ధర్నా...



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 26):ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్ గ్రామంలో గ్రామ దేవత మైసమ్మ అమ్మవారి ఆలయం ముందు ఉన్న చిన్న గుడి ధ్వసం మైంది. గ్రామస్థులు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలిచే గ్రామ దేవత ఆలయం ఎదుట గల గుడిని ఇలా ధ్వసం కావడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎవరైన ఉద్దేశ్యపూర్వకంగా ధ్వసం చేశారా లేక ప్రమాద వశాత్తు జరింగిందా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఆలయం ధ్వసమైన విషయాన్ని తెలుసుకున్న బీజేపీ నేతలు,విశ్వహిందూ నాయకులు గ్రామానికి చేరుకుని ధ్వసమైన ఆలయాన్ని పరిశీలించారు. ఆలయాన్ని ధ్వసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర నేతలు అందెబాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు కక్కునూరి వెంకటేష్‌గుప్త, మండల నాయకులు మల్చలం మురళి, విశ్వహిందూ రాష్ట్ర నేత చెట్ల వెంకటేష్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో హిందూ దేవాలయాలపై తరచూ దాడులు జరుగుతున్నాయని, పోలీసులు తీసుకునే చర్యలు నామమాత్రంగా ఉండటం చేత దాడులు పెరుగుతున్నాయని, ఇలానే దాడులు కొనసాగితే తాము ఇక సహించమని, పోలీసులు పకడ్బందీగా విచారణ చేపట్టి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాల జోలికి వస్తే గుండెల్లో గుబులు పుట్టించేలా తమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు, గ్రామస్థులు యువజన సంఘాల నాయకలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు టై, బెల్టులు అందజేత



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 26)ః 77వ గణతంత్ర దినొత్సవం సందర్భంగా మణి కొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులతో కలిసి ప్రో హెల్త్ కీనిక్ ఎమ్.డి. బిఆర్ఎస్ యూత్ ప్రసిడెంట్ వీరమళ్ల అజయ్‌గౌడ్ పాల్గొని జాతీయ జెండా ఎరుగవేశారు. అనంతరం విద్యార్ధులకు టై, బెల్టులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్,స్వర్గలోక వాహనం గ్రామ ప్రజలకు అంకితం చేసిన సర్పంచ్ మునగపాటి నవీన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జనవరి 26): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మా సొంత నిధులు పది లక్షల తో మా తండ్రి కీర్తిశేషులు మునగపాటి అంజయ్య జ్ఞాపకార్థం వాటర్ ట్యాంకర్ అంత్యక్రియలలో నిరుపేదలకు చేదోడుగా ఉండే విధంగా స్వర్గలోక వాహనం విరాళంగా అందజేశారు..ఈ కార్యక్రమంలోఉప సర్పంచు జొరల రమేశ్ ,వార్డు సభ్యులు తింగ్లీకర్ బేబీ మక్కజీ ,పోల్కం సునీత మహేందర్ ,ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ ,మహమ్మద్ షేక్ ఆజం ,కాడమోని స్వాతి ప్రభాకర్ ,వత్తుల శాలిని సన్నీ, కాకి పరమేష్ ,దిద్దెల శ్రీశైలం , ఆకుల వీరిబాబు , సున్నం స్వప్నా కృష్ణ ,జాటోత్ రుకేష్ ,రెవెళ్లే చంద్రమౌళి,మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం,శ్రీ శివగంగ ఆలయ చైర్మెన్ అల్లే కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి ,మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్ ,మాజీ పిఎసిఎస్ అంబయ్య యాదవ్ ,మాజీ ఎంపీటిసి సభ్యులు,పోతర్ల సుధర్శన్ యాదవ్ ,నాయకులు శ్రీ కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్ , ఓం సత్తార్, సుదీర్ గౌడ్, కాకి కుమార్ లు, ఆదిల్ అలీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణగంటి సుభాష్,దత్తు నాయక్, ఫరీద్ ,ఏపూరి రాజు,బంగారిగళ్ల లాజర్ ,మిద్దింటి యాదగిరి,అల్లే శ్రీశైలం, కాట్నం పర్వతాలు, ,జటావత్ హనుమత్ ,దుడ్డు కృష్ణ యాదవ్ ,మిద్దింటి బాలరాజ్ ,తెల్జీరి శ్రీశైలం ,గుర్రం భిక్షపతి,పూజారి శ్యామ్ ,పంచాయతి కార్యదర్శి ఎస్.సుజాత మరియు గ్రామ పెద్దలు ,పంచాయతి సిబ్బంది పాల్గొనడము జరిగినది.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

-మహానీయుల ఆశయాలను నెరవేర్చాలి : ఎమ్మెల్యే కాలే యాదయ్య..



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) ః చేవెళ్ల మండలంలో 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద మువ్వనెన్నల జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల మున్సిఫ్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి దశరథ రామయ్య, ఏసీపీ కార్యాలయం వద్ద ఏసీపీ కిషన్, చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషన్ వెంకటేశం, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో హిమాబిందు, చేవెళ్ల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏడీఏ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్య, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, వివేకానంద కళాశాల వద్ద ప్రిన్సిపల్ జైపాల్‌రెడ్డి, శ్రీచైతన్య కళాశాల వద్ద ప్రిన్సిపల్ శేఖర్, మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపల్ చిన్నపురెడ్డి, సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి సత్తిరెడ్డి, వివిధ పార్టీ కార్యాలయాల ఇంచార్జీలు జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతం అలపించారు. అనంతరం మహానీయులను స్మరించుకున్నారు. ఈకార్యాలయంలో అధికారులు, నాయకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : మంచాల సీఐ ఎ మధు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 26) : వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రత నియమాలు పాటించాలని సీఐ మధు సూచించారు. సోమవారం మండలంలోని నోముల గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అలైవ్ , అరైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ కుటుంబం కోసం క్షేమంగా ఇంటికి చేరాలనే ఉద్దేశ్యంతోనే పోలీస్ శాఖ ఈ 'అరైవ్, అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించడం మరువకూడదన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు హెచ్చరించారు. అతివేగం ప్రమాదకరమని, రోడ్డు నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ప్రాణ రక్షణే తమ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## రాజ్యాంగ విలువలే భారత బలం

- పీర్జాదిగూడ సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీ... తిరంగా బైక్ ర్యాలీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 26):** మేడ్చల్ జిల్లాలో దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ పీర్జాదిగూడ సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీని సోమవారం ఘనంగా నిర్వహించారు. పీ ర్జాదిగూడ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రజల్లో దేశభక్తి ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువత భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకాలతో రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,.. గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వ విలువలను గుర్తు చేసే పవిత్రమైన దినమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని, యువత రాజ్యాంగ అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి తిరంగా ర్యాలీలు ప్రజల్లో దేశభక్తిని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్, ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కర్ర రాజేష్, బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం
- బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ



**మేడిపల్లి, మేజర్ న్యూస్( జనవరి 26):** పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ అన్నారు. ఈ మేరకు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ సర్కిల్ కార్యాలయం నందు డిప్యూటీ కమీషనర్ ఎ.శైలజా జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు కరోనాలాంటి మహమ్మారిని సైతం లెక్కచేయకుండా వారి ప్రాణాలను పణంగా పెట్టి పనిచేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పారిశుద్ధ్య రంగంలో ఉత్తమ సేవలు అందించిన నలుగురు (04) ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను డిప్యూటీ కమిషనర్ శైలజ శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడుతూ, పట్టణ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని డిప్యూటీ కమీషనర్ శైలజ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ సర్కిల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



నాగారం డివిజన్ 5 లోని పలు కాలనీల్లో ప్రభుత్వ పాఠశాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మువ్వెనల త్రివర్ణ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస గౌడ్, మాదిరెడ్డి వెంకటరెడ్డి,దయాకర్ రావు, రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు...

కీసర,మేజర్ న్యూస్:

# ఉత్తమ సేవలకు ప్రశంసలు



- కలెక్టర్ మను చౌదరి
- జిల్లాలో 199 మంది ఉద్యోగులకు ఘన సత్కారం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 26):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లా అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య




శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఇండస్ట్రీస్?రెవెన్యూ) ఎస్. మాలతీ, మల్కాజిగిరి?కూకట్పల్లి జిల్లాల ఫైర్ ఆఫీసర్లు వి. శ్రీనివాస్, జె. కృష్ణ, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ భాయి, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ రెడ్డితో పాటు జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు తదితరులు తో కలిపి మొత్తం 199 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో అంకితభావంతో పనిచేసిన సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

# బాబాసాహెబ్ అడుగుజాడల్లో ...
# కీసర చౌరస్తాలో వైభవంగా జెండా ఆవిష్కరణ

**కీసర,మేజర్ న్యూస్,(జనవరి 26):** బాబాసాహెబ్ అడుగుజాడల్లో దేశ ప్రజలందరూ ప్రయాణించి సమానత్వాన్ని చూపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కీసర మండల అంబెడ్కర్ సంఘం పేర్కొంది. సోమవారం కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మండలం అంబేద్కర్ సంఘం కమిటీ సమిష్టి కృషితో జరిగిన ఈ వేడుకలో మండల అంబేత్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ త్రివర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన గణతంత్ర జెండా ఆవిష్కరణలో మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికార బృందం, మహిళా సంఘాలు, కీసర వి ఆర్ సెరినిటీ పాఠశాల విద్యార్థులు, కీసర లార్వెన్స్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులు పెద్ద ఎత్తున విచ్చేసి జండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. 1950 జనవరి 26న ప్రపంచమే గర్వించేలా స్వాతంత్రం సిద్ధించుకున్న భారతదేశానికి లిఖితపూర్వతమైన రాజ్యాంగంను బాబాసాహెబ్ అంబేద్కర్ రచించి



దేశానికి అందించిన రోజు నేడని అన్నారు. బాబా సాహెబ్ కోరుకున్న కలలు నిజం కావాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కీసర మండలం అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ, ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, బత్తుల ఆంజనేయులు, పులిపాక తిరుపతి, బొల్లి మహేష్, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శులు సుమన్ బన్నీ, మంచాల మహేష్, తాళ్ళ కిరణ్, గంగి ఆంజనేయులు, కుర్రి పరమేష్, ఎంకిరాల నర్సింగ్ రావు, ముఖ్య సలహాదారులు మొరుగు రవీందర్, రాగుల రమేష్ ముదిరాజ్, మంగళపూరి వెంకటేష్, చినింగని ఆనందరావు, రొండ్ల కృష్ణ, మంచాల రాజలింగం, దాయర బాల్ నర్సింహా, కీసర శ్రీ సీతారామాలయం చైర్మన్ నాయకపు వెంకటేష్, మెడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా, కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, బీఆర్ఎస్ కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు చినిం గని బాల్ రాజ్, మండల మాజీ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శిలు దాయర శ్రీనివాస్, తుడుం శ్రీనివాస్, మండల అంబెద్కర్ సంఘం సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్, చినింగని భూపాల్, రామారం సుజాత, బంటు శ్రీనివాస్, కానుకుంట్ల శ్యాం కుమార్, కీసర గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, కీసర మాజీ ఎంపీటీసీ మచ్చాని జంగయ్య యాదవ్, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొడుసు రమేష్ యాదవ్, రాయల శ్రావణ్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జూపల్లి రవిందర్ ,బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తటాకం భాను శర్మ, మచ్చాని రమేష్ యాదవ్, ముద్దం వెంకటేష్, సన్నాల శివ చారి, రెడబోయిన మహేష్, చంద్ర మౌళి, చినింగని నర్సింహా, జూపల్లి చంద్రం,రాంపల్లి అరుంధతి, రాగుల మంగ పలువురు పాల్గొన్నారు.

# యూనిటీ చారి ట్రబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో సేవలు అభినందనీయం

- సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రతి ఒక్కరు ముందుండాలి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 26):** యూనిటీ చారి ట్రబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో పేదలకు, విద్యార్థులకు సేవలు చేయడం అభినందనీయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా యూనిటీ చారి ట్రబుల్ ట్రస్ట్ సయ్యద్ మన్నన్ , సయ్యద్ సాబెర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఆట వస్తువుల పంపిణి కార్యక్రమాన్ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్య అథితిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవలు చేయడం ఎంతో అదృష్టమన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు సేవ కార్యక్రమాలు చేయడంలో ముందుడాలన్నారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత క్రికెట్ సామాగ్రి అందచేయడంతో యూనిటీ చారి ట్రబుల్ ట్రస్ట్ యాజమాన్యం సయ్యద్ మన్నన్ , సయ్యద్ సాబెర్‌లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా యూనిటీ చారి ట్రబుల్ ట్రస్ట్ యాజమాన్యం సయ్యద్ మన్నన్ , సయ్యద్ సాబెర్ లు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కూడ ఇలాంటి సేవ కార్యక్రమాలను అందరి సహకారంతో చేపడుతామని తెలియచేశారు.. చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు భవిష్యత్తులో కూడ విద్యాభివృద్ధికి



తోడ్పాటు నందిస్తు ముందుటామన్నారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు మెరుగైన విద్యాఅభివృద్ధి కోసం తమ వంతు సహాయ సాహకరాలు అందిస్తామరన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు దారాసింగ్, కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా యువ నాయకులు మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కోండాపూర్ సర్పంచ్ బిబి. హనీష్, రెగోండి సర్పంచ్ డీ. ఆశోక్, ఉప సర్పంచ్ పద్మ, మాణేయ్య, వెంకటయ్య, ఆశోక్‌వర్ధన్‌రెడ్డి,శ్రీనివాస్, బిచ్చప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 26): మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామ పంచాయితిలతో పాటు శంషాబాద్ జోన్లులోని తుక్కుగూడ ,మంఖాల్ వార్డులలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రిపబ్లిక్ డే సందర్భంగా గ్రామ గ్రామన ప్రభుత్వ ప్రైయివేట్ కార్యాలయలలో ,వివిధ రాజకీయ పార్టీల కార్యాయలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

★ జనసందేశ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 26) : ప్రాణపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడడంలో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని జనసందేశ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని తాళ్లపల్లిగూడ గ్రామంలో జనసందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. మండలంలో పలు గ్రామాల్లో జనసందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రక్తదానం చేయడానికి యుందుకు వచ్చిన వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సెన్సార్ బోర్డ్ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, మాజీ వైస్ ఎంపీపీ దన్నె బాషయ్య, సర్పంచ్ జోగు శంకరయ్య, ఉపసర్పంచ్ రాజేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుకన్య శేఖర్ రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జీ పొలమోని భిక్షపతి యాదవ్, సాతిరి కృష్ణ, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి సన్మానం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 26) : 77వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది సేవలను కొనియాడుతూ, వారిని సర్పంచ్ మానస వినయ్, ఉపసర్పంచ్ పందుగుల లింగం ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నీళ్ల పారిజాత, ఏరుకొండ మహేష్, రచన, గడ్డం పారిజాత, సాలయ్య, వింజమూరి వెంకట్ రెడ్డి, గ్యార జంగయ్య, శ్రీశైలం, దూసరి కల్పన, గ్యార శేఖర్, అశ్వల మాధవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి స్కూల్‌లో గణతంత్ర వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) : చేవెళ్ల మున్సిపల్ పామెన వార్డులోని సంస్కృతి ఇంటర్నెషనల్ స్కూల్‌లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోదుల వేషధారణలతో అలరించారు. ఈసందర్భంగా డైరెక్టర్ శశిపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా మాట్లాడుతూ...విద్యార్థులు మహనీయుల అడుగుజాడల్లో నాడవాలని, లక్ష్యాలను నిర్ధేశించుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది ఉన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణపతాకం...

### వీధివాడల్లో త్రివర్ణ తోరణాలు





ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 26): గణత ంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో వీధివాడల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తెల్లవారుజామునుండే వీధుల్లో విద్యార్థులు ప్రభాత భేరి నిర్వహించారు. వందేమాతరం, హారతమాతాకి జై అంటూ దేశభక్తి గేయాలతో పల్లెల్లో మారుమోగింది. 47గ్రామ పంచాయతీల్లో తండాల్లో విద్యార్థి, యువజన, కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు త్రివర్ణ పతాకాన్ని అవిష్కరించి వందనం చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సంధర్భంగా నిర్వహించిన ఆటల, పాటల, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం పలువురు గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి మహనీయులను త్యాగాలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను వివరించారు. ప్రపంచ దేశాలకెళ్ల ఎంతో గొప్పది భారత రాజ్యాంగం అని కొనియాడారు. దేశ గౌరవాన్ని, భారత రాజ్యాంగాన్ని పెంపొందించేలా వ్యవహరిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సబ్యులు, యువకులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ లైన్ ఇన్స్‌పెక్టర్‌గా బాల్‌రాజ్‌గౌడ్



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 26): గణతంత్ర దినొత్సవ వేడుకలలో భాగంగా బండ్లగూడ టిజి ఎస్‌పిడిసిఎల్ కరెంట్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న బాలరాజుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఉత్తమ లైన్ ఇన్స్‌పెక్టర్‌గా ప్రసంస పత్రాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుముందు మంచిగా పని చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు లేకుండా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 26): గణతంత్ర దినొత్సవ వేడుకలలో భాగంగా మణికొండ డివిజన్‌లోని కురుమ సంఘం భవనం వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వే డుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చిలుకూరి బీరప్ప, సభ్యులు ఈ. యాదయ్య, బి. శ్రీరాములు, బి. ముత్యాలు, డి.బాబు, బి. శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి ఈ. వెంకటేశ్, కోశాధికారి గణేష్, సభ్యులు జె.లక్ష్మయ్య, డి. కృష్ణ, జె. బిక్షపతి, డి. లక్ష్మణ్, బి. రమేష్, బి. మల్లేష్, దేవులపల్లి కృష్ణ, జి. చంద్రప్రకాశ్, కె. బీరప్ప, బి. శివకుమార్, డి.నర్సింగరావు, ఎమ్. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత పరిరక్షణకోసం కట్టుదిట్టమైన చర్యలు

▶▶ ఫ్యూచర్ సీటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

▶▶ ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌లో గణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 26): శాంతి భద్రతల పరిరక్షణ కోసం కట్టుద్టిమైన చర్యలు తీసుకుంటామని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనర్ సుదీర్ బాబు తెలిపారు.గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని సోమవారం కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూ పరిధిలోని ఫ్యూచర్ సిటీ కమీషనరేట్‌లో కమీషనర్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రెండ్లీ పోలీస్ మంచివారి మాత్రమే కాని నేరస్తులకు కాదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం ఫ్యూచర్‌సిటీకి అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సీఎం చేతుల మీదుగా ఫ్యూచర్ సీటీ కమీషనరేట్ భవనానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. విద్యార్థులు నృత్యప్రదర్శన,బతుకమ్మ సంబురాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీసీపీలు,ఏసీపీలు,సీఐ,ఎస్‌లు పాల్గొన్నారు.

## కార్యకర్తల గెలుపు కృషి చేస్తాం

–మున్సిపల్ బీఆర్ఎస్ సత్తా చాటాలి –బీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

–బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, అనుచరులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) : పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు అండగా ఉంటామని, మీకు పదవులు వచ్చేలా కష్టపడుతామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయభాస్కర్ రెడ్డి తన అనుచరులతో బీజేపీని వీడీ సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన కనకమామిడి మల్లారెడ్డి, అనంత్‌రెడ్డి, మల్గారి రఘుపతిరెడ్డి, మోసిన్ తదితరులకు కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఎన్నో పదవులు అనుభవించామని, తమకు పదవుల కన్న కార్యకర్తలే ముఖ్యమన్నారు. పార్టీని నమ్ముకొని పని చేసే కార్యకర్తల కోసం కష్టపడుతామన్నారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేసేలా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలు అమలులో విఫలమైందని, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ గుర్తులపై జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పనితీరు తెలుస్తుందన్నారు. ప్రజల్లో కేసీఆర్ అంటే ఎంతో గౌరవం ఉందని, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి, నియోజకవర్గం ఇంచార్జీ దేశమల్ల అంజనేయులు, మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



## 29 మంది పోలీస్ అధికారులు,సిబ్బందికి ఉత్తమ ప్రతిభ ప్రశంసాపత్రాలు



ప్రశాంసపత్రం అందుకుంటున్న ధారూర్ సీఐ రాఘురాములు



ప్రశాంసపత్రం అందకుంటున్న మొమిన్‌పేట్ ఎస్ఐ అరవింద్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 26):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 29 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు ఎస్పీ స్నేహ మెహ్రా ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ గౌరవాన్ని అందుకున్న వారిలో ధారూర్ సర్కిల్ సి.ఐ.సిహెచ్. రఘురాములు, మోమిన్‌పేట్ ఎస్.ఐ.ఎం. అరవింద్ ప్రముఖంగా ఉన్నారు. డి.పి.ఓ. కార్యాలయం నుండి సీనియర్ అసిస్టెంట్లు మొహమ్మద్ అయూబ్, ఎం. సాయి ప్రసాద్, మరియు ఐటీ సెల్ నుండి ఎం. కేశవులు తమ సేవలకి గుర్తింపు పొందారు. జిల్లాలోని వివిధ ప్రత్యేక విభాగాల నుండి జి. కృష్ణ (డిసిఆర్‌బి),ఎస్. ప్రమీల మరియు కె.మీన (డిఎస్బీ), టి. రామకృష్ణ (క్లూస్ టీమ్),ఎం. పార్వతీశం (పిసిఆర్), మరియు పి. చంద్ర శేఖర్ (డిటిసి) ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సామాజిక సేవలో భాగంగా భరోసా కేంద్రం సపోర్ట్ పర్సన్ జి. హెప్జిబా, టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ వి. రమేష్ కూడా ఈ జాబితాలో నిలిచారు. వివిధ పోలీస్ స్టేషన్లలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించిన కానిస్టేబుళ్లు మరియు హెడ్ కానిస్టేబుళ్లలో జమీల్ (చెంగోముల్),రమేష్ వర్మ (కొడంగల్), ఎస్. గోపాల్ మరియు ఎండి. జహంగీర్ పాషా (పరిగి),బలరామ్(మోమిన్‌పేట్), నర్సిములు (వికారాబాద్), నరేష్ (ధారూర్),జయవర్ధన్ (సిసిఎస్), జె. సాయికృష్ణ యాదవ్(తాండూర్),బి. అశోక్ కుమార్ (కరన్‌కోట్),ఎం. శ్రీనివాస్(యాలాల), మరియు కె. నాగేంద్ర (బషీరాబాద్) జిల్లా అధికారుల నుండి పురస్కారాలు అందుకున్నారు. వీరితో పాటు డి.ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఆర్. వెంకటయ్య, శేఖర్, బి. జగ్గమ్మ, మరియు యు. సత్యనారాయణ కూడా ఉత్తమ పనితీరు కనబర్చిన వారిలో ఉన్నారు.

## కరీంపూర్‌లో స్కూల్ పిల్లలకు సైకిళ్లు, బ్యాగ్స్ పంపిణీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 26):** 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం కరీంపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ సబానబి సాదత్ పటేల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్, రియల్ ఎస్టేట్ వ్యాపారవేత మోదుగు శ్రీధర్ కరీంపూర్ నుండి మోత్కుపల్లి స్కూల్ వెళ్తున్నటువంటి స్టూడెంట్స్ కి(10) సైకిళ్లు పంపించి చేశారు. ఈ సందర్బంగా సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్, రియల్ ఎస్టేట్ వ్యాపారవేత మోదుగు శ్రీధర్‌కు కరీంపూర్ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా కరీంపూర్ గ్రామంలో చదువుతున్నటువంటి స్కూల్ పిల్లలందరికీ 100 స్కూల్ బ్యాగులు సయ్యద్ హాశం (నసీర్) మరియు సిహెచ్. శ్రీధర్‌లు పంపిణీ చేశారు. వారికి స్టూడెంట్స్ మరియు తల్లిదండ్రులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాలు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ అనిల్ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యేసు, వార్డ్ మెంబర్స్, హెడ్మాస్టర్ శ్రీనివాస్, టీచర్ నర్సింలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిమితులకు లోబడి వ్యవస్థలు నడుచుకోవాలి

- ఉప్పల్ కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ జడ్జ్ కె.శ్రీకాంత్..
- మేడిపల్లిలో ఉప్పల్ కోర్టులో మొదటిసారిగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..
- ముఖ్య అతిదులుగా ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కె.శ్రీకాంత్, అడిషనల్ జడ్జి బి. వీరన్న..

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):** రాజ్యాంగానికి లోబడే వ్యవస్థలు నడుచుకోవాలని మేడిపల్లి లో



నూతనంగా ఏర్పడిన ఉప్పల్ కోర్టు ప్రిన్సిపాల్ జూనియర్ జడ్జి కె. శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ కోర్టులో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ కె.శ్రీకాంత్, సెకండ్ అడిషనల్ జూనియర్ జడ్జి బి.వీరన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ జడ్జ్ కె. శ్రీకాంత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారు మాట్లాడుతూ...... ప్రతి ఒక్కరు హక్కుల కోసం పోరాడుతూనే, వాటిని హరించే హక్కు ఏ ప్రభుత్వానికి గాని లేదా ఏ వ్యక్తి కి గాని లేదని పేర్కొన్నారు. హక్కులతోనే మనందరికీ ఉద్యోగావకాశాలు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా నిజాయితీగా తమ యొక్క విధులు నిర్వహించాలని సూచించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ కూడా ఈ ప్రాంతంలో స్థలం కేటాయించామని, అందరి సహకారంతో త్వరలోనే అది కూడా పూర్తి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅడ్వకేట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం సమానత్వం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి

- పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి
- పీర్జాదిగూడలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):** సామాజిక న్యాయం సమానత్వం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ



పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...., భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలు మన ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తదుపరి బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పీర్జాదిగూడ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, బాలరాజు, వరికల శ్రీనివాస్, శ్యామల సాయిలు, శ్యామల నర్సింహా, శ్యామల శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, అశోక్, అక్షిత్, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అమర్ పటేల్, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 26):** కుల్కచర్ల మండల పరిధిలోని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో నూతన సర్పంచులు, తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ మనోహర్ చక్రవర్తి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ రమేష్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి కిరణ్ కుమార్‌గౌడ్ ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, యువజన సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఉత్తమ ఎంపీడీవోగా రామకృష్ణ నాయక్..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 26):** మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కుల్కచర్ల మండల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ గణతంత్ర వేడుకలు సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగారామకృష్ణ నాయక్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ నాయక్.. మాట్లాడుతూ అవార్డులు బాధ్యతలను పెంచుతాయని అన్నారు. రానున్న రోజుల్లో మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని చెప్పారు. జిల్లా ఎంపీడీవో అవార్డు అందుకున్న సందర్భంగా మండలంలో కార్యదర్శులు, సర్పంచులు, మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

### మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి..






**మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):** క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పీర్జాదిగూడ నగరం మాజీ కార్పొరేటర్ దొంతరి హరి శంకర్‌రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి మేడిపల్లి డివిజన్ పరిధిలోని సాయి హిల్స్ కాలనీలో గణతంత్ర దినోత్సవం,కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమీ 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు మూలే నళిని మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా దృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందని,క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని అన్నారు. అకాడమీలో శిక్షణ పొందిన వారు రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా తయారు కావాలని అకాంక్షించారు. అనంతరం 4వ వార్షికోత్సవ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కోచ్‌లు-కోచ్ లు, విజేతలు వారి తల్లితండ్రులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

డిపిఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



# ఎస్పీ ఆఫీసులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 26):గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రా జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించి, పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించి, భారత రాజ్యాంగ విలువల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ...., భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని, అలాగే బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగ ఆత్మతో పాటు ప్రజాస్వామ్య విలువలే భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టాయని ఆమె పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాలను కాపాడటం ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆమె, పోలీస్ అధికారులు క్రమశిక్షణ, అంకితభావం మరియు మానవీయ దృక్పథంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని పరిష్కరించే ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ఆమె తెలిపారు.అలాగే నేర నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు మరియు పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన వంటి అంశాల్లో పోలీసులు మరింత చురుకుగా పనిచేయాలని ఆమె సూచించారు. శాంతియుత, స్నేహ పూర్వక సమాజ నిర్మాణానికి పోలీసులు మరియు ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.వేడుకల ముగింపులో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఎస్‌బీఐ వెంకటపతి రాజు, ఆర్‌ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.



# యువత క్రమశిక్షణతో ముందుకు సాగాలి

–ప్రభుత్వ చీఫ్ విఫ్ డా. పట్నం మహేందర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) : యువత తమ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును నిర్మించుకునేలా క్రమశిక్షణతో, కార్యచరణతో మందుగు సాగాలని ప్రభుత్వ చీఫ్ విఫ్ డా. పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని డా. పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుప్రతిలో సోమవారం 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ చీఫ్ విఫ్ డా. పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ... స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో నిర్మించిన భార రాజ్యాంగ సూత్రాలు, లక్ష్యాలను జాతీయ నాయకులు కలలుగన్న విధంగా అమలు పరుచుకొని ప్రపంచంలోనే భారతదేశాన్ని అద్భుతమైన శక్తిగా తీర్చిదిద్దుకుందామన్నారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లాంటి వారి కలలను సాకారం చేస్తూ క్రమశిక్షణతో, కార్యచరణతో ముందుకు సాగాలన్నారు. రోడ్డు ప్రమాదాల జరిగిన సందర్భాల్లో, అనారోగ్యంతో వస్తున్న నిరుపేదలకు పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి వైద్యులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమలంలో ప్రిన్సిపాల్ జోయారాణి, అకాడమిక్ డైరెక్టర్ గౌరీ, మెడికల్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్‌రావు, ఏజీఎం రవివర్మ, వినోద్‌రెడ్డి, మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు రఘువీర్ రెడ్డి, కేసారం ప్రతాప్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికిమేలు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 26): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు, వెంకటేశ్వరనగర్ కాలనీ బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా కౌన్సిల్ వ్యవస్థాపకులు సీతారాం దూళిపాళ పాల్గొని జెండా ఎగురవేసి శ్రీ వెంకటేశ్వర కాలనీ నుంచి వైఎస్‌ఆర్ కాలనీ లింక్‌రోడ్ వరకు మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటి రాబోయే తరాలకు ఆదర్శంగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందెలక్ష్మణ్‌రావు, ప్రధానకార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్, ట్రెజరర్ సుమనళిని, మాజీ కౌన్సిలర్లు పద్మారావు, నవీన్‌కుమార్, వైఎస్ఆర్ కాలనీ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి దేవరాజు, నివాసితులు సుబ్బారావు, విక్రమ్, ఇమ్రాన్, శివ, జగదీష్, శ్రీను, గోల్కొండ హిల్స్ అధ్యక్షులు ఖుర్షీద్, గోల్డెన్ వ్యూ ప్రధాన కార్యదర్శి అతిఫ్, నెక్నాంపూర్ వార్డు నెంబర్ 128 స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కె. సర్కిల్‌లో గణతంత్ర దినొత్సవం



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 26): 77వ గణతంత్ర దినొత్సవం సందర్భంగా మణికొండ ఆర్‌కె సర్కిల్, కెపిఆర్ కాలనీలోని జాతీయ జెండా ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 26):ప్రజలకు అందించిన సేవలను గుర్తించి అధికారులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. 77 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఎస్ఈ శ్రీరామ్ మోహన్,డీఈ భాస్కర్‌రావు, ఏడీఈ శంకర్, కందుకూరు ఏఈ వేణుగోపాల్‌రెడి, మహత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలె 100 రోజులు పూర్తి చేనటువంటి పీల్డ్ అసిస్టెంట్‌లు సీహెచ్ రవిందర్, సత్తయ్యలకు ఎంపీడీవో సరిత చేతుల మీదుగాప్రశంస పత్రాలు అందుకున్నారు.కార్యక్రమంలో ఏపీవో రవిందర్‌రెడ్డి, టీఏ రవికుమార్, పీల్ట్‌అసిస్టెంట్‌లు అక్కెనపల్లి శ్రీనివాస్,డి.శేఖర్,వెంక టేష్‌లు సన్మానించారు.



# ముువ్వన్నెల రెపరెపలు

- మేడ్చల్ కలెక్టరేట్లో అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ మను చౌదరి
- సమన్వయంతోనే అభివృద్ధి : జిల్లా అధికారులకు కలెక్టర్ పిలుపు
- పోలీసుల గౌరవ వందనం- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 26): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గత ఏడాది కాలంలో జిల్లా వ్యాప్తంగా అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పురోగతిని వివరించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు పక్కాగా చేరేలా అధికార యంత్రాంగం అంకితభావంతో పనిచేయాలని సూచించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సిహెచ్. శ్రీధర్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, కలెక్టరేట్ ఏఓ సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ సంస్థల్లో జాతీయ పతాకావిష్కరణలు ఘనంగా జరిగాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలు గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.



## పెద్దేముల్ అధికారులకు ఉత్తమ అవార్డులు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 26):** పెద్దేముల్ మండలంలో పని చేస్తున్న పలు శాఖల అధికారులు సోమవారం గణతంత్ర దినోత్సం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగ అవార్డులు అందుకున్నారు. పెద్దేముల్ మండలానికి చెందిన ఉపాధి హమి ఈసీ కృష్ణ, పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యదర్శి లాలప్పలు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. అదేవిదంగా పలు పాఠశాలల ప్రదానోపాద్యాయులు జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఏవన్ హరిత విద్యాలయం ఎంపికైన ప్రదానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగ అవార్డులు అందచేశారు.కొండాపూర్ ప్రదానోపాధ్యాయుడు గోబ్ర్యాతో పాటు పలు పాఠశాలల ఉపాద్యాయులు అవార్డులు అందుకున్నారు.

## అంబేద్కర్ ఆశయాల్లే మాకు మార్గదర్శకం

★ అహ్మద్ గూడ ఆర్జీకే కాలనీ, డబల్ బెడ్ రూమ్ కాలనీ నూతన అంబేద్కర్ సంఘం ఎన్నిక



**కీసర,మేజర్ న్యూస్, (జనవరి 26):** అహ్మద్ గూడ ఆర్జీకే కాలనీ, డబల్ బెడ్ రూమ్ కాలనీల నూతన అంబేద్కర్ సంఘం ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా గోల్లూరి రాజు ఎన్నికైయ్యారు. దమ్మాయి గూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్, కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు పులిపాక తిరుపతి అద్వర్యంలో జరిగిన సమావేశంలో అర్జీకే కాలనీ, డబల్ బెడ్ రూమ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొలూరి రాజు, ప్రదాన కార్యదర్శి ఉల్లి సురేష్ లు నియామకమైయ్యారు. కార్యక్రమంలో మేడ్చల్ అగ్రికల్చర్ డైరక్టర్ ఈగ శ్వేతా రాజు, ఆర్జికే కాలనీ అధ్యక్షుడు పోతారాజు రాములు, డబల్ బెడ్ రూమ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యకు మరో అడుగు

★ స్మార్ట్ టీవీ బహుకరించిన సామల బుచ్చిరెడ్డి

★ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామల బుచ్చిరెడ్డి ముందడుగు వేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని పోచారం ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతుల నిర్వహణకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం స్మార్ట్ టీవీని పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ద్వారానే విద్యా సమానత్వం సాధ్యమవుతుందని, అన్ని వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజంలో అసమానతలు తొలగిపోతాయని పేర్కొన్నారు. డిజిటల్ బోధనతో విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెరుగుతుందని, ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సమాజం అందరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు బద్దం నర్సింహా రెడ్డి, బద్దం మల్లికార్జున రెడ్డి, మెట్టు తిరుమల్ రెడ్డి, మోత్కుపల్లి భాస్కర్ రెడ్డి, నరేష్ గౌడ్, ఆకిటి యుగేందర్ రెడ్డి, నటరాజు, నాగరాజు, వెంకటేష్, నాగచైతన్యతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 26):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు 500 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో అంబేడ్కర్ చౌరస్తా నుంచి పోస్టాఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. గణతంత్ర దినోత్సవంలో విద్యార్థులు సమరయోధుల వేషాధారణతో ఆకట్టుకున్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.లక్ష్మి వెంకటయ్య, ప్రిన్సిపాల్ డి.వీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. గణతంత్ర దినోత్సవం విశిష్టత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగరవేశారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

కొడంగల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఎగరవేశారు. చిన్ననందిగామలో కరణం దత్తాత్రేయ రావు, పలుగురాళ్ల తండాలో విస్లావత్ మోతిలాల్, ఉడిమేశ్వరంలో కుమ్మరి శ్రీనివాస్, పోచమ్మ తండాలో మూడవత్ సునీత, పాటిమీదిపల్లిలో వార్ల కవిత, ఎరన్‌పల్లిలో వెంకటయ్యతో పాటు వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగరవేశారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ అంజిలయ్య, వార్డు సభ్యులు, కురుమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్పను ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు పూజ శాలువాలతో సన్మానించారు.

# పెద్దేముల్‌లో ఊరూర ఘనంగా గణ తంత్ర దినోత్సవ వేడుకలు

– పంచాయతి కార్యాలయాల వద్ద జెండాలు ఎగురవేసిన కొత్త సర్పంచ్‌లు

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (జనవరి 26):** గణతంత్ర దినోత్సవ వాన్ని పురష్కరించుకోని పెద్దేముల్ మండలంలోని బుద్దారం, మారేపల్లి, పెద్దేముల్, అడ్కిచెర్ల, గాజీపూర్, మంబాపూర్, మారేపల్లి, జైరాంతండా, ఓంమ్లా నాయక్‌త ండా, కందనెల్లి, ఇందూరు, పాషాపూర్, ఆత్కూర్, ఆత్కూర్‌తండా, బండమీదిపల్లి, జనగాం, తట్టెపల్లి, రుక్మాపూర్, దుగ్గాపూర్, కొండాపూర్, రెగోండి, కందనెల్లితండా, గోట్లపల్లి, గిర్మాపూర్, హన్మాపూర్, మారేపల్లితండా ఎర్రగోడుతండా , మన్‌సాన్‌పల్లి, కాణాపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో సోమవారం గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 7గంటల నుండి ఆయా పాఠశాలల విద్యార్థులు వాడ వాడన తిరిగి



పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న దృశ్యం

జెండాలను ఎగురవేశారు. పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ , పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శంకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్వేత, గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద సర్పంచ్ దాసరి చిన్న నర్సిములు, వివేకానంద పాఠశాలల్లో ప్రిన్సిఫాల్ కరుణాకర్‌రెడ్డి, విద్యుత్ కార్యాలయంలో ఏఈ రఘువీర్, మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి నర్సింగ్‌రావు, ఉపాధి కార్యాలయంలో పీఓ నర్సింగ్‌రావు, ఎఫ్ఎస్‌సీఎస్‌లో మురళీగౌడ్, తట్టెపల్లి పీఎస్‌సీఎస్‌లో సీఈఓ రాజమౌళితో పాటు ఆయా గ్రామాల పంచాయతి కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం పలు ప్రభుత్వ పాఠశాలల వద్ద విద్యార్థులకు క్రీడలు నిర్వహించి బహుమతులు అందచేశారు.

## ఆర్బీఓఎల్ కంపెనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి



**యాలాల, మేజర్ న్యూస్(జనవరి 26):** తాండూరు నియోజకవర్గం యాలాల మండలంలోని జక్కేపల్లి గ్రామం వద్ద ఉన్న ఆర్బీఓఎల్ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్బీఓఎల్ కంపెనీలో జాతీయ జెండాను ఎండీ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఆవరణలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సరళ రెడ్డి మాట్లాడుతూ.. స్వేచ్ఛాయిత వాతావరణం కోసం రూపొందించిన రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ నిబద్ధత కలిగి ఉండాలని,అతిపెద్ద రాజ్యాంగంను ఏర్పాటు చేసుకొని పాలన కొనసాగిస్తున్న ఈ రోజు మాన గణతంత్ర దినోత్సవం అని అన్నారు.దేశం పట్ల దైవం పట్ల ప్రతి ఒక్కరు నిబద్ధత కూడా కలిగి ఉండాలని అన్నారు. ఈ వేడుకల్లో ఆర్బీఓఎల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మూడు చింతలపల్లి-అలియాబాద్ మున్సిపాలిటీల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్లు




**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 26):** ఉమ్మడి శామీర్‌పేట మండల పరిధిలోని మూడు చింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీల కార్యాలయాల్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణాల్లో జరిగిన కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్లు పవన్ కుమార్, చంద్రశేఖర్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్లు మాట్లాడుతూ,.. గణతంత్ర దినోత్సవం దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, భారత్ ఒక గణతంత్ర దేశంగా అవతరించిందని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపాలిటీ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు తదితర సంస్థల్లో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మహనీయుల త్యాగాలను మరవద్దు - 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను మరువద్దని, నేటి యువత వారి దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జల్ పల్లి, పహాడి షరీఫ్, షాహిన్ నగర్ ప్రాంతాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో కేఎల్ఆర్ పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హైదరాబాద్ నగరం తరహాలో జిహెచ్ఎంసి లో విలీనం అయిన జల్ పల్లి, పహాడి షరీఫ్, షాహీనగర్ డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. రోడ్లు డ్రైనేజీ, వీధిదీపాలు, మంచినీటి వసతులు కల్పించి పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ఎంత ఖర్చైనా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వెనకడుగు వేయరని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. కుల మతాలకతీతంగా అందరం కలిసి మెలిసి ఉండాలని, భారత రాజ్యాంగం కల్పించిన స్వాతంత్ర ఫలాలు అట్టడుగు వర్గాలకు అందేలా కాంగ్రెస్ నాయకత్వం చర్యలు తీసుకుంటుందని, అహింసా వాదంతో బ్రిటీషర్స్ ను తరిమేశాక స్వయంపాలన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, నవీన్ గౌడ్, అబ్దుల్ భారీ, నవాజ్, శ్రీనివాస్, పహాడీ షరీఫ్, షాహినగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లేడు లో విద్యుత్ ఏ ఈ తాత్కాలిక కార్యాలయం ప్రారంభం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:26): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో నూతనంగా విద్యుత్ ఏ . ఈ కార్యాలయం ప్రారంభం చేశారు. అనంతరం డీ ఈ. శ్యాంసుందర్ మాట్లాడుతూ ఉమ్మడి మండలం గా ఉన్న కొందుర్గు లో నే ఏ. ఈ ఆఫీస్ ఉండేదని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా రైతులకు అందుబాటులో లేకుండా ఉండే అని స్థానిక రైతుల నుంచి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారో నాకు తెలుసని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారని డీ ఈ శ్యాంసుందర్ తెలిపారు. ఇక్కడ మీకు ఏ . ఈ. నర్సిములు అందుబాటులో ఉంటాడని ఆయన పరిచయం చేశారు. ఈ కార్యాలయం తాత్కాలిక కార్యాలయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపెట ఏ. ఈ ఈశ్వర్, షాద్ నగర్ రూరల్ శన్ముకరెడ్డి, టౌన్ సాయికృష్ణ, కొందుర్గు రవి కుమార్, ఎచ్ 81 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కావలి వెంకటేశ్, ప్రభాకర్ చారి, ప్రభాకరరెడ్డి, చిన్నారెడ్డి, షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్ పటేల్, కాంట్రాక్టర్ మధుసూధన్ రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ తహాశీల్దార్ గా జగదీశ్వర్.

**కలెక్టర్ నారాయణరెడ్డి, జే సి. చంద్రారెడ్డిల చేతుల మీదుగా చౌదరి గూడెం మండల తహసల్దార్ జగదీశ్వర్ ఉత్తమ అవార్డు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:26): 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డి ల చేతుల మీదుగా అందించారని తహాశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. ఈ అవార్డు అందుకున్న తహాశీల్దార్ జగదీశ్వర్ ను మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకులు అధికారులు ప్రశంశలు కురిపించారు.

## చౌదరి గూడెం మండల ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్

## జిల్లా స్థాయి ఉత్తమ ఎం పి డి. ఓ ప్రవీణ్ కుమార్.



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:26): 77 వ గణతంత్ర వేడకల్లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణ రెడ్డి జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డి ల చేతుల మీదుగా ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ అందుకొన్నారు. జిల్లా స్థాయి లో ఉత్తమ అవార్డును అందుకున్న ప్రవీణ్ కుమార్ ను మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పం చులు, వివిధ పార్టీల నాయకులు ప్రశంశలు కురిపించారు.

## పద్మశాలి పొదుపు సంఘం ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ జనవరి (26):శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం అధ్యక్షులు మసున రవికుమార్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, సంఘం పాలక వర్గ సభ్యులు, కుల పెద్దలు, పొదుపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహానీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):ఎందరో మహనీయుల త్యాగఫలితంగా స్వాతంత్రం లభించిందని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాలాపూర్, మల్లాపూర్, కొత్తపేట, బడంగ్ పేట్ గాయత్రి ల్స్ తదితర ప్రాంతాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో అమరేందర్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలు నాయక్, బాల్ లింగని, జంగయ్య, తోట్ల భానుప్రసాద్, లక్ష్మి శెట్టి మనోహర్, అహ్మద్ బామ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, యాదయ్య, మైసయ్య, ప్రశాంత్, రాజేష్ ఠాకూర్, శ్రీనివాస్, బద్దం మల్లారెడ్డి, గిరి, ఆంజనేయులు, బిమగిరి రాజు, సత్యనారాయణ, జగదీష్ గౌడ్, జగన్ గౌడ్, ఫరాన్ మీర్జా, హలీమ్ ఖాన్, ఇస్మైల్, అలీ, రమేష్, శ్రీకాంత్, ప్రవీణ్, వై వి రెడ్డి, దేవేందర్ గౌడ్, చక్రధర్ రావు, కృష్ణ, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ అధికారులతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సామాజిక సంఘ కర్త గణాటే రాజు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ప్రవీణ్, రాజశేఖర్, మహేష్ తదితరులు ఉన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి, అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

## యువన్ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26): శ్రీరామ కాలనీ యువన్ హై స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ వేషాధారణలతో ఆటపాటలతో అందరినీ అలరించారు. మంచి ప్రదర్శన అందించిన విద్యార్థులకు యువన్ స్కూల్ చైర్మన్ తాటి మహేష్, డైరెక్టర్ కం. ప్రిన్సిపల్ తాటి సుజాత, కో డైరెక్టర్ సుమ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ హర్ష స్కూల్ లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26): 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శ్రీ హర్ష టెక్నో స్కూల్ ఆవరణలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిహెచ్ఎంసి జల్ పల్లి పరిధి, శ్రీరామ కాలనీ శ్రీ హర్ష టెక్నో స్కూల్ ఆవరణలో స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. చిన్నారులు దేశ స్వతంత్రం కోసం పోరాడిన వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, ఆటపాటలు, నృత్యాలతో అందరిని మైమరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, మస్నా రవికుమార్, భీమనపల్లి వెంకటేష్, మురళి, నామని కృష్ణ, గుద్దేటి బిక్షపతి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ. ఎంతోమంది స్వతంత్ర పోరాట యోధుల కృషి ఫలితమే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉస్కెమూరి శిరీష, అకాడమిక్ డీన్ ఏ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ వి స్వప్న, జి ఎన్ విష్ణు, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జల్ పల్లి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26): జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్ జాతీయ జెండాను ఎగరవేసి, అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పహాడీ షరీఫ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి, జల్ పల్లి సర్కిల్ 64వ డివిజన్ పహాడీ షరీఫ్ చౌరస్తా, ఎస్టి హిల్స్ హై స్కూల్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జల్ పల్లి మాజీ కౌన్సిలర్ పందెం కొండల్ యాదవ్, స్థానికులు ముషరఫ్, జాకీర్, అమిత్ ఖాన్, సంతోష్ రెడ్డి, వెంకటేష్, కుమార్, ప్రశాంత్, మీనాజ్, బిలాల్ పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26): శ్రీరామ కాలనీ కోటి విద్యాలయ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ కర్రెస్పాండెంట్ దామోదర్ సచిన్ సోనీ పారిశుద్ధ్య కార్మికులచే జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సంద ర్భంగా పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించిన సచిన్ సోనీ కి కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, జల్ పల్లి పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సత్య సాయి కాలనీలో కమ్యూనిటీ భవనం ప్రారంభం

ప్రజా కార్యక్రమాలకు కేంద్రంగా, కాలనీ అవసరాలను తీర్చే వేదికగా రూపుదిద్దుకున్న నూతన హాల్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26) :** ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ సత్య సాయి హౌసింగ్ కాలనీలో కీర్తిశేషులు బోయపల్లి నర్సమ్మ?సత్తిరెడ్డి రెడ్డిల జ్ఞాపకార్థం నిర్మించిన నూతన కమ్యూనిటీ భవనాన్ని సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా ప్రారంభించారు. ఈ కమ్యూనిటీ హాలును స్థల దాతలు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి, సూర్య యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, రఘురాం రెడ్డిలు ప్రారంభించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ కమ్యూనిటీ భవనం కాలనీ ప్రజల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడే వేదికగా నిలుస్తుందని. ప్రజల ఐక్యతను పెంపొందించడంలో, వివిధ కార్యక్రమాలకు కేంద్రంగా ఇది సేవనిచ్చే భవనంగా మారనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, అల్వాల సంతోష్ గౌడ్, రఘు, లోకేష్, కాలనీ వాసులు కృష్ణ గౌడ్, డాక్టర్ ప్రసాద్, ఇరత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్గనూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు






**యాలాల్,మేజర్ న్యూస్ (జనవరి 26):** మండల పరిధిలోని అగ్గనూర్ జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ,జానపద, ఆధునిక నృత్యాల సమ్మేళనంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. విద్యార్థుల ప్రతిభను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలిపారు. నృత్య ప్రదర్శనల ద్వారా పిల్లలలో ఆత్మవిశ్వాసం,సృజనాత్మకత పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. నృత్య ప్రదర్శనలతో పాఠశాల వాతావరణం ఉత్సాహంగా మారింది. పాఠశాల ప్రాంగణం జాతీయ జెండాలు,రంగురంగుల అలంకరణలతో శోభాయమానంగా మారింది. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత,రాజ్యాంగ విలువలు,దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు,నృత్యాలు,నాటికలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా దేశభక్తిని చాటే నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అగ్గనూరు సర్పంచ్ మంజుల భీమప్ప, ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,యువజన సంఘం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సెలబ్రిటీ క్లబ్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 26):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శామీర్‌పేట డివిజన్‌లో ఉన్న సెలబ్రిటీ క్లబ్‌లో త్రివర్ణ ఆకారంలో ఫుడ్ ఫెస్టివల్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు. సెలబ్రిటీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఇన్‌కమ్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.వి.వి. సుబ్రమణ్యం, సెలబ్రిటీ క్లబ్ డైరెక్టర్ సరోజినీ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు త్రివర్ణ మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేయగా, క్లబ్ ప్రాంగణం పండుగ



వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌ను ముఖ్య అతిథులు సుబ్రమణ్యం, డైరెక్టర్ సరోజినీ రెడ్డిలు ప్రారంభించారు. దేశభక్తి భావాలను ప్రతిబింబించేలా త్రివర్ణ థీమ్‌తో ఏర్పాటు చేసిన వంటకాలు సభ్యులను



విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సెలబ్రిటీ క్లబ్ మేనేజర్ ఎం. విజయ్ భరత్, ఆర్.ఎం. హరి జోసఫ్‌తో పాటు క్లబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న సాటివారికి సాయం చేయడం మానవ ధర్మం



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 26):** ఆపదలో ఉన్న సాటివారికి సాయం చేయడం మానవ ధర్మమని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెర్రిపోతుల నర్సిములు అన్నారు. సోమవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన దావీదు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల నర్సిములు దావీదు నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దావీదు అంత్యక్రియలకు రూ.5,000 నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి రాజు, జెర్రిపోతుల మల్లేష్, బూరుగు మల్లేష్, నవీన్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేయాలి



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 26):** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో గులాబీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు డాక్టర్. చామకూర భద్రారెడ్డి పిలుపునిచ్చారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గోనె హరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ వార్డు కార్యాలయాన్ని డాక్టర్. చామకూర భద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మూడు చింతలపల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలన్నారు. కేశవరం 24వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సభ్యురాలు కొంపల్లి మాధవి భూమేష్ గౌడ్‌ను, అలాగే 20వ వార్డులో బొమ్మలపల్లి చిత్తరిని భారీ మెజారిటీతో గెలిపించి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కైవసం చేసుకోవాలని కోరారు. చైర్మన్ పదవిని కూడా బీఆర్ఎస్ పార్టీ సొంతం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 26):** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,.. భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా అవతరించి 77వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ కమిటీ మూడు సంవత్సరాల పాటు కష్టపడి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించి దేశానికి అంకితం చేసిందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికీ సమాన హక్కులు కల్పించిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, జాతి, లింగ భేదాలు లేకుండా ఓటు హక్కును కల్పించి తమకు నచ్చిన ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇతర సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి,దేశభక్తి సమన్వయంగా కీసరగుట్టలో గణతంత్ర వేడుకలు

రాజ్యాంగ విలువలే సమాజానికి మార్గదర్శకం: ఈవో కట్టా సుధాకర్ రెడ్డి




**కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 26):** శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, కీసరగుట్టలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని పరిపాలన భవనం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ, ఆలయ ఈవో కట్టా సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రాజి రెడ్డి, కౌకుట్ల కృష్ణారెడ్డి, రెడ్డబోయిన ప్రవీణ్, మొరుగు ముత్యాలు, పోచబోయిన రాజు, నలోళ్ళ కుమార్, జూపల్లి సాయిలు, పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశ ఐక్యతకు పునాదిగా నిలుస్తోందని, ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భక్తితో పాటు దేశభక్తి కూడా ప్రతి ఒక్కరిలో పెంపొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొని వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ★ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు, గ్రామ పంచాయతీలలో జాతీయ పతాకం ఆవిష్కరణ



కందుకూరు,మేజర్‌న్యూస్: (జనవరి 26): 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలలు,కళాశాలలో ఘనంగా జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంపై ఆర్డీ జగదీశ్వర్‌రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. తాహసీల్దార్‌కార్యాలయంపై తాహసీల్దార్ కె.గోపాల్, ఎంపిడిఓ కార్యాలయంపై ఎంపీడీవో సరిత జెండాను ఎగురవేశారు.పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించారు.ఎ

★పోలీస్‌స్టేషన్‌లో సి.ఐ కె.సీతారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎస్‌ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

★నోబుల్ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ బైరు కొండల్ రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు.

★శ్రీనికేతన్ హైస్కూల్‌లో జాతీయ పతాకం ఎగుర వేసిన ప్రిన్సిపల్ మట్ట శేఖర్ గౌడ్.

★కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండ ల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,నాయకులు సౌడపు వెంకటేష్ గౌడ్, ప్రశాంత్ కుమార్, సయ్యద్ అజీజ్, సరికొండ జంగన్, ఎండి అఫ్జల్‌బేగ్, సుధాకర్‌రెడ్డి వరికుప్పల బాబు, గాదే కుమార్, మాజీ సర్పంచ్ శ్రావణి జంగారెడ్డి, సర్పంచ్ బాల్‌రాజ్, పెరుమల్ల శేఖర్, సులేమాన్,జగదీష్, యాదగిరి, ఎఎండి ఫైవ్, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, అనిల్, నవీన్, నిరంజన్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

★ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మండల కృష్ణ జాతీయ పతాకం ఆవిష్కరించారు. సామాజిక గ్రంథాలయంలో చైర్మన్ టి.శ్రీనివాస్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

★బీజేపీ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పథాకం ఎగుర వేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, సీనియర్ నాయకులు సాధ మల్లారెడ్డి, జిట్ట రాజేందర్‌రెడ్డి, ఎన.నర్సింహరెడ్డి,బి.సత్యనారాయణరెడ్డి,రఘునంద న్, దేశం సత్తిరెడ్డి, యాదగిరి,రామకృష్ణ, రవిందర్ గౌడ్, దయాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

★బేగంపేట్‌లో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పులగాజుల లింగం, గ్రామపెద్దలు పల్లె కేశవులు, శ్రీశైలం, రమేష్, కెశివ, ఆకుల రమేష్, పి.శివ, తదితరులు పాల్గొన్నారు.

★కొత్తగూడలో సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

★బైరాగిగూడలో సర్పంచ్ పల్స కృష్ణగౌడ్ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అందుగుల సత్యనారాయణ, ఎండి దావూద్, సర్వర్,పలుస శివప్రసాద్ గౌడ్, బాబురావు,యాచారం జంగయ్య వెంకటేష్, నరేందర్, యాదగిరి, నాగేష్, శంకర్, అనిత,స్రవంతి, స్వరూప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







★నవతరం యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షులు తాళ్ల అఖిల్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, పెద్దలు పాల్గొన్నారు.

★అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

★లేమూర్‌లో సర్పంచ్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ పతాకం ఆవిష్కరించారు.





## గండిపేట్ మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 26) గండిపేట్ మండలంలోని పలు ప్రాంతాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



మంచిరేవుల హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గ్రామస్తులు.



ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి.

బండ్లగూడ జాగిర్ సర్కిల్ 121 డివిజన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్.





గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు.

## విద్యార్థులు రేపటి జాతి రత్నాలుగా ఎదగాలి

### –సినీ అర్టిస్ట్ బిత్తిరి సత్తి, సీఐ ఉపేందర్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) :విద్యార్థులు రేపటి జాతి రత్నాలుగా ఎదగాలని సినీ, మిమిక్రీ అర్టిస్ట్, కమిడియన్ బిత్తిరి సత్తి(రవికుమార్), డిటెక్టివ్ సీఐ ఉపేందర్ అన్నారు. 77వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణంలోని సత్యసాయి గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన సినీ కమిడియన్ బిత్తిరి సత్తి, డిటెక్టివ్ సీఐ ఉపేందర్‌లు విద్యాలనుద్దేశించి మాట్లాడుతూ...నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని అన్నారు. క్రమశిక్షణతో విద్యానభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమ తల్లితండ్రులకు హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వాలన్నారు. స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు తేజశ్రీ, వనం శిరీష, పాఠశాల డైరెక్టర్లు నల్ల నాయుడు, స్వరూప్‌రెడ్డి, శ్రీనివాస్, వినోద్, సంతోష్, ప్రిన్సిపల్ అరుణ్‌మణి, స్నేహలత, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.





భవాని నగర్ కాలనీ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ భూపాల్ గౌడ్.



కిష్టారెడ్డి నగర్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కిస్టాపూర్ మాజీ ఉపసర్పంచ్ నేరేడు శేఖర్ ముదిరాజ్.

## ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర వేడుకలు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 26): గణతంత్ర వేడుకలను సందర్భంగా మణికొండ పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాలలో మణికొండ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ కౌన్సిలర్లు పురుషొత్తం, లక్ష్మీనారాయణ, కిరణ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్ ఉపాధ్యాయులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

సూర్య
www.suryaa.com

మంగళవారం
27 జనవరి 2026

## మండల అభివృద్ధిలో చురుకైన పాత్ర ఎంపీడీవో విశ్వప్రసాద్

### జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**తాండూర్ రూరల్,మేజర్ న్యూస్(జనవరి 26):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా, తాండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) విశ్వ ప్రసాద్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, సమర్థతను గుర్తిస్తూ సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విశ్వప్రసాద్ మాట్లాడుతూ.....ఈ పురస్కారం తో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేద ప్రజలకు నిరంతరం నిపక్షపాతంగా కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.నా సేవను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా కలెక్టర్, ప్రతీక్ జైన్,తాండూర్ శాసనసభ్యులకు బుయ్యాని మనోహర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించడానికి సీఎం కప్ పోటీలు

### జిల్లా ఉద్యానవణ శాఖ అధికారి,తాండూరు మండల ప్రత్యేక అధికారి ఎం ఏ సత్తార్



**తాండూరు రూరల్, మేజర్ న్యూస్(జనవరి 26):** గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉద్యానవణ శాఖ అధికారి, తాండూరు మండల ప్రత్యేకాధికి ఎం ఏ సత్తార్ అన్నారు.సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాండూరు మండలంలో 33 గ్రామపంచాయతీలలో నేటినుండి 27వ తేదీ,28వ తేదీల్లో గ్రామీణ స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.గ్రామ పంచాయతీల్లో ఎంపికైన వారికి ఈ నెల 30, 31వ తేదీన మండల స్థాయి లో క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంపీడీఓ, ఎంఈ ఓ, పీఈటీల సహాకారంతో సీఎం కప్ పోటీలు పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. సీఎం కప్ క్రీడాపోటీలతో గ్రామీణ ప్రాంతంలో ఉన్న( యువత ) క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికితీసే తీసిందికి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీకి క్రీడలను నిర్వహించేందుకు కావలసిన నిధులను మంజూరు చేశామని తెలిపారు.

## మొరంగపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మొమినిపేట్,మేజర్ న్యూస్ (జనవరి 26):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ సాయమ్మోళ్ల అరుణ బిచ్చయ్య జాతీయపథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంతోమంది స్వతంత్ర సమరయోధుల కృషి ఫలితంగానే మనకు స్వతంత్రం వచ్చిందని గుర్తు చేశారు.భారతదేశ పౌరులు అందరు రాజ్యాంగాన్ని గౌరవించాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా నడవాలని సూచించారు.గ్రామ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి,ఉప సర్పంచ్ బాల్ రెడ్డి,ఉపాధ్యాయులు,వార్డ్ సభ్యులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మండలంలో 77వ గణతంత్ర వేడుకలు

### పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాలు ఆవిష్కరణ

**తాండూర్ రూరల్,మేజర్ న్యూస్( జనవరి 26):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు తాండూరు మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీలలో ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గౌతాపూర్ గ్రామ సర్పంచ్ సుజన మహేష్, చంగేస్పూర్ గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, ఉప సర్పంచ్ గుడ్యం శ్రీనివాస్, కొత్లాపూర్ సర్పంచ్ చంద్రకళ వెంకట్రాంరెడ్డి, అల్లాపూర్ సర్పంచ్ చెన్నప్ప, పర్వతాపూర్ సర్పంచ్ వీరారెడ్డి, సిరిగిరి పెట్ పరశురాం, కోట బాస్ పల్లి సర్పంచ్ స్వరూప వెంకట్రాంరెడ్డి, మల్కాపూర్ సర్పంచ్ పండరి , జినుగుర్తి సర్పంచ్ మడపాతి చరణ్, చిట్టి ఘనపూర్ సర్పంచ్ విజయ్ పటేల్, చంద్రవంచ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, బెల్కటూర్ సర్పంచ్ నాగ లక్ష్మి, భోగిపూర్ సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వివిధ గ్రామాల ఉపసర్పంచులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు జినుగుర్తి నాగప్ప, చిట్టి ఘనపూర్,నర్సిరెడ్డి, జినుగుర్తి హై స్కూల్ రవీందర్, విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



### భారతీయ యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నుల పంపిణీ

★గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న భారతీయ యంగ్ లీడర్స్

★గ్రామ సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్



భారతీయ యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభించారు.సోమవారం మండల పరిధిలోని చేన్ గేష్ పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్, పెన్నులను గ్రామ సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్ గౌడ్,ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్ ల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామంలోని నిరుపేద విద్యార్థులతో పాటు నిరుపేద కుటుంబాలకు చేయూతనందిస్తామని నిరుపేద కుటుంబంలో పిల్లలను చదివిపించని వారికి చదివించేందుకు ఉన్న చదువులు చదివించేందుకు మా సంస్థ ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి వీరప్ప, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

తాండూరు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఐకెపి, పంచాయతీరాజ్, ఐసిడిసి, ఏటఓ కార్యాలయం ఆయా శాఖల అధికారులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వతంత్ర సమరయోధులను స్మరించుకు నారు స్వతంత్ర సమర యోగులు చేసిన త్యాగఫలమే గణతంత్ర దినోత్సవం అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎమ్మార్వో తారా సింగ్, ఏ టి వో వెంకటరమణ, వ్యవసాయ అధికారి కొమరయ్య, ఎంఈఓ వెంకటయ్య, నిర్మల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వయం పాలన అమల్లోకి వచ్చిన దినం

- గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..
- సర్పంచులు దయాకర్, భూపతిరెడ్డి





**పూడూర్, మేజర్ న్యూస్,(జనవరి 26):** వివక్షత లేని సమ సమాజం కోసం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సర్పంచులు దయాకర్,భూపతిరెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని ఎన్కెపల్లి, రేగడి మామిడిపల్లి గ్రామాలలో నూతన సర్పంచులు 77వ, గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఎన్కెపల్లి సర్పంచ్ దయాకర్ పాఠశాల అభివృద్ధి,మౌలిక వసతుల కొరకు 11వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన కండక్టర్ రవి విద్యార్థులకు సమాచార సేకరణ కొరకు టెలివిజన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరా కు అందజేశారు. అనంతరం..రేగడి మామిడిపల్లి గ్రామ సర్పంచ్ భూపతిరెడ్డి పాఠశాల అభివృద్ధి కొరకు సౌండ్ బాక్స్,బ్యాండ్ ను బహూకరించారు.ఉపసర్పంచ్ నాగమణి గోపాల్ 5000/- యువజన సంఘాల సభ్యులు 10000/- రూపాయలు పాఠశాల అభివృద్ధి కొరకు ప్రధానోపాధ్యాయులు వంశీచందర్ రెడ్డి కి అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. ఎందరో మహనీయులు దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. వారి త్యాగ ఫలితమే స్వేచ్ఛ స్వతంత్రాలు అని కొనియాడారు.అంబేద్కర్ అందించిన రాజ్యాంగంతోనే సమ సమాజం,సమానత్వం, వ్యక్తి స్వేచ్ఛ అభివృద్ధి లభిస్తుందని తెలిపారు.యువత సమాజ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో.. ఉప సర్పంచ్లు వార్డ్ నెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### మండల కేంద్రంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం





**యాలాల్, మేజర్ న్యూస్(జనవరి 26):** మండల కేంద్రంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేస్తూ జండా వందనం చేశారు.ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో వెంకటస్వామి, ఎంపీడీవో కార్యాలయంలో సాయి శ్రీనిజ ,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విఠల్ రెడ్డి,ఎంఈఓ రమేష్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సిద్దు రామేశ్వర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు యాలాల్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సిహెచ్.శివయ్య ,కేజీబీవీ పాఠశాలలో మంగమ్మ, వివిధ హాస్టల్లో జాతీయ పతాకాన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు,సాంస్కృతిక నృత్యాలతో వేడుకలు అకట్టుకున్నాయిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశమంతటా దేశభక్తి వాతావరణం వెల్లివిరిసింది.ఈ కార్యక్రమంలో యాలాల్ గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 26) షాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం చైర్మన్ చిల్కమర్రి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు క్రీడా పోటీలు నిర్వహించి, వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### రేగడి చిల్కమర్రి పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేసిన సర్పంచ్



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 26): మండల పరిధిలోని రేగడి చిల్కమర్రి ప్రాథమిక పాఠశాలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం గ్రామ సర్పంచ్ ఏనుబోతుల శ్వేత శివారెడ్డి 18వేల విలువైన సౌండ్ బాక్స్‌ను అందజేశారు. అలాగే ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 7వేల విలువైన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యా బృందం గ్రామ సర్పంచ్ ఏనుబోతుల శ్వేత శివారెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు గ్రామ పంచాయితీ వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్పంచ్ ఏనుబోతుల శ్వేత శివారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ నరేందర్ జీ, వార్డు సభ్యులు కుమార్, మల్లారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, స్వప్న రమేష్, లక్ష్మీరాములు, నందిని రాకేష్, మాజీ సర్పంచ్ జమాల్‌పూర్ బందులాల్, గ్రామస్థులు బుగ్గ రాములు, నర్సింహ్మారెడ్డి, బాలయ్య, శ్రీరాములు, హరీష్‌రెడ్డి, జంగయ్య, రాంచందర్, ప్రధానోపాధ్యాయులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

### కుమ్మెర గ్రామంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) : మండల పరిధిలోని కుమ్మెర గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ చెన్నోళ్ల అనురాధఆశోక్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ అనురాధఆశోక్, ఉపరస్పంచ్ జూలూరి పాండుగౌడ్ మాట్లాడుతూ...గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామలు కావాలన్నారు. గ్రామంలో అందరూ ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. డా.బీఆర్ అంబేద్కర్ సూచించిన మార్గాలను అనుసరించి గామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు కావలి శంకర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన కౌశిక్ రెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 26): మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ డివిజన్ పరిధిలో, జిల్లా సౌందర్య విజయ్ ఆధ్వర్యంలో ప్రశాంతి హిల్స్ డివిజన్‌తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తుంచుకొని జాతీయ సమైక్యతను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం, పండ్లు, వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేసి మానవతా భావాన్ని చాటుకున్నారు. ఈ సేవా కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు పొందింది.ఈ కార్యక్రమంలో అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, దిండు భూపేష్ గౌడ్, మదారి రమేష్, డిప్లాల్ చౌహాన్, అనిల్ కుమార్ యాదవ్, సిద్ధాల అంజయ్య, నర్సిరెడ్డి, పల్లె జంగయ్య గౌడ్, లలిత జగన్ బాలరాజ్, దయానంద్ ముదిరాజ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఐక్యతతో ముందుకు సాగాలి



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 26): బడంగ్‌పేట్ సర్కిల్16 పరిధిలోని ఏజీఆర్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ఐక్యతతో ముందుకు సాగాలని సంకల్పం చేశారు. జాతీయ గౌరవాన్ని ప్రతిబింబించేలా వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.

ఈ కార్యక్రమంలో బుచ్చిరం, మహేష్, నరసింహ చారి, రామ్మోహన్ రెడ్డి, శ్రీహరీ, క్రాంతి కుమార్, చిన్నారావు, సంతోష్, నాయుడు జగన్, నరేందర్, కృష్ణ పండు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీలో జాతీయ పండుగ వాతావరణం సందడి నెలకొంది.

### స్వచ్ఛ్ పాఠశాలలుగా ఎంపికైన ఎల్గొండగూడ,వెంకమ్మగూడ పాఠశాలలు



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 26) ఎస్ హెచ్ వి ఆర్ 2025-2026 విద్యా సంవత్సరానికి గాను రంగారెడ్డి జిల్లా నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి ఎనిమిది పాఠశాలలు 5 స్టార్ రేటింగ్ సాధించి, జిల్లా స్థాయిపురస్కారం సాధించాయి.అందులో రెండు పాఠశాలలు షాబాద్ మండలం నుండి ఎంపీపీస్ వెంకమ్మ గూడ, ఎంపీపీస్ ఎల్గొండ గూడ పాఠశాలు 5 స్టార్ రేటింగ్ సాధించి, జిల్లా స్థాయి పురస్కారం సాధించాయి. షాబాద్ మండలం నుంచి జిల్లా స్థాయి అవార్డుకు రెండు పాఠశాలలు కు సోమవారం కలెక్టర్ నారాయణ రెడ్డి గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్టిఫికెట్, మేమొంటం తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిఈఓ సుశీందర్ రావు,షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్,జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ఎల్ఈడి స్క్రీన్ బహుకరణ

**-గ్రామ అభివృద్ధికి కృషి -గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య**




షాబాద్ మండల పరిధిలోని సంఘపల్లి గూడ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య విద్యార్థులు ఆన్లైన్ లో పాఠాలు వినడం కోసం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఎల్ఈడి స్క్రీన్ బహుమానంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు ఎదగడం కోసం, భవిష్యత్తులో వారు వచ్చే తరాల వారికి మార్గదర్శకంగా ఉండడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులుపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో గాంధీ పేరు కొనసాగించాలి

**-సొసైటీ మాజీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) :మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును యథావిధంగా కొనసాగించాలని ముడిమ్యాల సొసైటీ మాజీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. ముడిమ్యాల గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహం నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధిహామీలో గాంధీ పేరును తొలగించే ప్రయత్నం దురుదేశపూరితమని, నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌడిచెర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఉప సర్పంచ్ గోనె జంగారెడ్డి, నాయకులు గోనె శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో స్వవలంబన భారత్ నిర్మాణమే లక్ష్యం

**77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇంద్రావత్ రవి నాయక్**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 26:రాజ్యాంగ స్ఫూర్తితో శక్తివంతమైన, స్వవలంబన భారతాన్ని నిర్మించడమే మన సంకల్పమని, యావత్ భారతీయ పౌరులందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మీర్ పేట్ మాజీ కార్పొరేటర్, బీజేపీ జీఎస్ (ఎంఎంసీ) ఇంద్రావత్ రవి నాయక్ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతలకుంట, లెనిన్ నగర్ గవర్నమెంట్ స్కూల్ మరియు అంగన్వాడీ కేంద్రంలో, అలాగే మీర్ పేట్ బీజేపీ కార్యాలయం వద్ద నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు బిక్షపతి చారి తో పాటు ఇంద్రావత్ రవి నాయక్ మాట్లాడుతూ..., భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుచేస్తుందని, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను ఆచరించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, జాతీయ ఐక్యత, సామాజిక సమానత్వం, దేశభక్తిని మరింత బలపర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
27 జనవరి 2026

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోటపల్లి, మేజర్ న్యూస్(జనవరి 26):** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోటపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామపంచాయతీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. కోటపల్లి మండల కేంద్రంలో 7 గంటల కు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై త్రివర్ణ పథకాన్ని ఎగురవేయగా, తాసిల్దార్ కార్యాలయం ఎదుట తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయం ఎదుట స్థానిక సర్పంచ్ బసమ్మ, మత్స్యశాఖ కార్యాలయం ఎదుట అధ్యక్షులు రావిరాల ఆనంద్, ప్రైవేటు ప్రభుత్వ కార్యాలయల ఎదుట స్థానిక అధికారులు తదితరులు ఎగురవేయగా, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్రప్ప ఎగరవేశారు. అలాగే ఆయా గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎంపికైన స్థానిక సర్పంచులు జెండాను ఎగరవేశారు. కోటపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**ధారూర్,మేజర్ న్యూస్ (జనవరి 26):** మండల కేంద్రంలోని ఎంపిడిఓ,ఎంఆర్ఓ, వ్యవసాయ కార్యాలయం,ఎంఈఓ,ఐకెపి, ఎన్ఆర్ఈజియస్ ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పాఠశాలలు, మండల పరిదిలోని అన్ని గ్రామ పంచాయతీల ముందు నూతనంగా ఎన్ని కైన గ్రామ సర్పంచ్ లు జాతీయ జెండాను ఎగుర వేశారు.ఈ సందర్భంగా అల్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మంత్రి విజయ లక్ష్మి సర్పంచ్ ఎగురవేశారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గోవింద్,వార్డు సభ్యులు గ్రామ పెద్దలు,యువజన సంఘాల , సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు స్వర్గీయ యెన్నం తుల్జప్ప జ్ఞాపకార్థంగా మైక్ సెట్ అందజేత

### గ్రామ ఉపసర్పంచ్ యేన్నం కవిత జగదీష్




**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సెక్రెటరీ స్వర్గీయ యెన్నం తుల్జప్ప పేరుపైన మండల ప్రజా పరిషత్ పాఠశాల వీరారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ యెన్నం కవిత జగదీష్, గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి తో కలిసి మైక్ సెట్ లౌడ్ స్పీకర్ డొనేట్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...





**పూడూర్, మేజర్ న్యూస్,(జనవరి 26):** 77వ,గణతంత్ర దినోత్సవం సందర్భంగా పూడూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.పూడూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కిషోర్ పాషా,తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ విజయకుమార్,ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో పాండు,రైతు వేదిక భవనం నందు ఎంఏవో తులసీరామ్ ఎంఈఓ కార్యాలయం నందు ఎంఈఓ సాయి రెడ్డి,మా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నూతనంగా గెలుపొందిన సర్పంచులు జాతీయ జెండాలను జెండాను ఆవిష్కరించే,మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర సమరంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు.భారత రాజ్యాంగం అందించిన హక్కులు,స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు.సమాజంలో ఐక్యత సోదర భావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. మహనీయుల అడుగుజాడల్లో ప్రతి పౌరుడు నడవాలని అన్నారు.దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, తాజుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, పిఎస్ఎస్ వైస్ చైర్మన్ వీరయ్య గౌడ్,మండల స్థాయి అధికారులు యువజన సంఘాల సభ్యులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహా రక్తదాన శిబిరం

- తిమ్మాయిపల్లిలో రక్తదాన శిబిరం ఏర్పాటు
- 60 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ
- మార్వాడి యువమంచ్ సేవలు మరవలేనివి.. సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి



**యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 26 ):** మండలం పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా తాండూర్ మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవ సేవకు నిమగ్నమై రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చని,ప్రతి ఆరోగ్యవంతుడు తప్పనిసరిగా రక్తదానం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... 77వ గణతంత్ర దినోత్సవం జాతీయ పండుగ రోజున రక్తదానం చేయడం దేశ సేవతో సమానమని అన్నారు. రక్తదాతలకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ధృవపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్వాడి యువమంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సార్డా, తాండూరు అధ్యక్షులు అనిల్ సార్డా,కోశాధికారి అరుణ్ సార్డా,రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రాఠి,ఏఎంసీ డైరెక్టర్ రాజు, కెపిఎస్ మల్కయ్య గ్రామ సర్పంచ్ అమర్ నాథ్ రెడ్డి,గ్రామ పెద్దలు భీమప్ప, యువకులు,మంచ్ సభ్యులు పవన్ సోని, నితిన్ సోమాని, బ్రిజ్ మోహన్ బూబ్, దినేష్ పర్తాని,రమాకాంత్ పండిత్,లక్ష్మీనారాయణ బూబ్, కరణ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వశిష్ట పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు




**యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 26 ):** మండలం పరిధిలో బషీరాబాద్ రోడ్డు మార్గంలో లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా లో శ్రీవశిష్ట పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం జాతీయ జెండాలు,రంగురంగుల అలంకరణలతో శోభాయమానంగా మారింది. ప్రధానోపాధ్యాయులు రిజ్వానా,జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు.అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత,రాజ్యాంగ విలువలు,దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.దేశభక్తి గీతాలు,నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.ముఖ్యంగా దేశభక్తిని చాటే నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రాధిక, కరస్పాండెంట్ హరి కృష్ణ ఉన్నారు.

## మైలార్‌దేవరంపల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 26):** వికారాబాద్ మండల పరిధిలోని మైలారం దేవరాంపల్లి గ్రామ పంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ కొమ్మని అనంతయ్య జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో మంది స్వాతంత్ర సమరయోధుల కృషి ఫలితంగానే మనకు స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. భారత దేశ పౌరులందరూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడవాలని, మనం చేసే ప్రతి పనిలో భారత జాతి మనుగడకు దేశ భక్తి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య,ఉప సర్పంచ్ వసంత గ్రామ పెద్దలు వార్డు సభ్యులు అశోక్, నర్సిములు లక్ష్మి, బుగ్గయ్య నర్సమ్మ తిరుపతిరెడ్డి, చాకలి నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 26):** ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. ఎస్సై జీ.వి.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు... ఉడిమేశ్వరం గ్రామానికి చెందిన చిన్న దస్తప్ప (36) సోమవారం అదే గ్రామానికి చెందిన అంజిలప్ప వరి పంట పొలంలో చదును చేస్తుండగా ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ఘటనలో దస్తప్ప అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడు దస్తప్పకు భార్య శ్యామల, నలుగురు సంతానం ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుల ప్రశంషా పత్రాన్ని అందుకున్న దోమ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 26):** దోమ మండల కేద్రం లో గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ప్రశంషా పత్రానీ అందుకున్నారు .

## రాజ్యాంగం అట్టడుగు వర్గాల అభివృద్ధికి బీజం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26) :** రాజ్యాంగ నిర్మాణం ద్వారా దేశంలోని అట్టడుగు వర్గాల అభివృద్ధికి బీజం వేసిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పిస్తుందని, ప్రత్యేకంగా అట్టడుగు వర్గాల అభివృద్ధికి బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం మొత్తం సేవ చేశారని యువత గుర్తుంచుకోవాలి అని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ వేడుకలో పోచారం మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, యంజాల భాస్కర్ గౌడ్, కొంతం శంకర్ రెడ్డి, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, నానావత్ భిక్కునాథ్ నాయక్, మంగ రెడ్డి, అశోక్, రాంరెడ్డి, కుమార్, వెంకటేష్, మట్టా రమేష్, శ్రీశైలం, అర్జున్ రెడ్డి, ఉసికె రాఘవేంద్ర, జైపాల్ రెడ్డి, లోకేష్, యంజాల శివ, కరుణాకర్ రెడ్డి, వినయ్, విశ్వ, కిరణ్, సంతోష్, శ్రీకాంత్, కృష్ణ, మహేష్, గాంధారి ప్రశాంత్, శాండీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న ఊరే–చెన్నపట్నం..

### తను చదివిన పాఠశాల అభివృద్ధి కొరకు ఆర్థిక సాయం..

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి,వార్డు సభ్యుడు పెద్దిని ప్రకాష్



**పూడూర్, మేజర్ న్యూస్,(జనవరి 26):** చదువుతోనే విద్యార్థులకు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి,వార్డ్ నెంబర్ పెద్దిని ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని దేవనోని గూడా గ్రామంలో 77వ,గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కొరకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కన్నతల్లి,ఉన్న ఊరు,ఋణం తీర్చుకోవడానికి,పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.దారిద్ర రేఖజుబీ దిగువన ఉన్న పేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. వారికి ఐఐటి,త్రిబుల్ ఐటీ లాంటి టెక్నాలజీతో కూడిన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన స్వేచ్ఛ, సమానత్వం,హక్కులు,ఐక్యత కొరకు పనిచేస్తానని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ తన వంతు సహాయం అందజేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ..పాఠశాల అభివృద్ధికి సహకరించిన వార్డ్ నెంబర్ పెద్దిని ప్రకాష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నిర్మల నారాయణ,ఉపాధ్యాయులు ప్రభు నాయక్,వార్డ్ నెంబర్లు దస్తయ్య,అంజయ్య,శ్రీనివాస్, శిల్ప,శ్రావ్య, గ్రామ పెద్దలు విశ్వనాథం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తే కఠిన చర్యలు

- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి
- వికారాబాద్ టౌన్ సీఐ కె. రఘుకుమార్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 26):** రౌడీషీటర్లు ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వికారాబాద్ టౌన్ సీఐ రఘుకుమార్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునిరౌడీ షీటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇన్‌స్పెక్టర్ స్పష్టం చేశారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ప్రజలలో భయాందోళనలు సృష్టించే చర్యలకు పాల్పడకూడదని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మంచి ప్రవర్తనతో వ్యవహరించి, పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఇకపై ఎవరైనా క్రిమినల్ కేసుల్లో పాల్గొన్నట్లయితే, సంబంధిత వ్యక్తులపై పీడీ యాక్ట్ పెడతాం మరియు వారిపై చట్టపరమైన వంటి కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. అలాగే, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేయడం, రాజకీయ వైరం పెంచే విధంగా పోస్టులు చేయడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలకు పాల్పడిన వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపు ఉండదని తెలిపారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుదాంష్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 26):** జిహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుదాంష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,... భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని, ప్రజాసేవలో అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు శైలిజ హరినాథ్, మాజీ ఎంపీపీ శ్యామ్ రావు, మాజీ కౌన్సిలర్ నడికొప్పు నాగరాజు, కౌడే మహేష్, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు నందా రెడ్డి తదితరులు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం అర్పించారు.దేశభక్తి నినాదాలు, రాజ్యాంగ విలువలపై సందేశాలతో వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 26):** క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యం కలుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో బహుమతులు అందించారు. క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, నిర్వాహకులు రామక్రిష్ణగౌడ్, వసీమ్, అనిల్ పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం




**బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 26):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని బొంరాస్‌పేట్ మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో ఉత్తమ సేవలకు గుర్తింపుగా బొంరాస్‌పేట్ తహసీల్దార్ పద్మావతి, డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్, రికార్డు అసిస్టెంట్‌లు ఊశప్ప, మోతిచందర్, కృష్ణ, సర్వేయర్ మహేశ్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## నేరాల నియంత్రణలో విశిష్ట సేవలు: డీఐ కిరణ్‌కు ప్రశంసా పత్రం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 26):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వేడుకల్లో మేడ్చల్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ నేర పరిశోధన, నియంత్రణలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మల్కాజ్‌గిరి డీసీపీ శ్రీధర్ తో కలిసి డీఐ కిరణ్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేసి ఆయన సేవలను అభినందించారు. నేరాల దర్యాప్తులో సమర్థత, చట్ట పరిరక్షణలో నిబద్ధతతో పనిచేయడం పోలీస్ శాఖకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. డీఐ కిరణ్ సేవలను పలువురు అధికారులు, సహచరులు అభినందించారు.

## జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుల ప్రశంసా పత్రాన్ని అందుకున్న దోమ తహశీల్





**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 26):** దోమ మండల పరిధిలో గత కొన్ని రోజులుగా మండల ప్రజలకు అందుబాటులో ఉండి రెవిన్యూ పరంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ గా గోవిందమ్మ, నాయబ్ తహశీ ల్దార్ గా నర్సిములు జూనియర్ అసిస్టెంట్ వినోద్ కు ప్రశంషా పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మును ముందు కూడా దోమ మండల ప్రజల సమస్యల కొరకై అందుబాటులో ఉండి నిరంతరం గా కృషి చేస్తామని అన్నారు.

## ఇంద్రనగర్ కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- 100 మంది విద్యార్థులకు షీల్డుల పంపిణీ
- గిర్మాపూర్ ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్

అందజేస్తానని మణికంఠ గౌడ్ హామీ



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 26):** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రామన్నగారి మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణికంఠ గౌడ్ మాట్లాడుతూ,.. భారతమాత ఆగస్టు 15న స్వాతంత్ర్యాన్ని సాధించగా, జనవరి 26న రాజ్యాంగాన్ని స్వీకరించి గణతంత్ర దేశంగా అవతరించిందని పేర్కొన్నారు. అనేక మంది త్యాగధనుల పోరాట ఫలితంగానే ఈ స్వేచ్ఛ లభించిందని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మందికి మిక్చర్, స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు వంద మంది విద్యార్థులకు షీల్డులను అందజేశారు. అలాగే గిర్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ఫిల్టర్‌ను అందజేస్తానని మణికంఠ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో స్థానికులు రామకృష్ణ, శివ, రఫిక్, మోనార్కు, అంజాత్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 26):** దోమ మండల పరిధిలోని గ్రామ పంచాయతీలు, వివిధ పాఠశాలలో, రైతువేదికలలో, అంగన్వాడీ కేంద్రాలలో, మదర్ డైరీ లలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాలను ఎగరవేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం , ఎంపిడిఓ,యం ఆర్సి ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో,ఐకేపీ లలో తహసీల్దార్ గోవిందమ్మ, ఎంపిడిఓ గ్యామా, యం ఈ ఓ వెంకట్,మాజీ చైర్మన్ యాదవ రెడ్డి, ఏపియం శోభా జాతీయ పథకాన్ని ఎగురవేశారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి,స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు.విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు,వివిధ పార్టీల నాయకులు, ప్రధానోపాధ్యాయులు,ఉపా ధ్యాయులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఏఈ డి. అల్లాజికి మెరిటోరియస్ అవార్డు ప్రధానం



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి 26):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా హౌసింగ్ ఏఈ డి. అల్లాజి సోమవారం విశిష్ట సేవల(మెరిటోరియస్) అవార్డు అందుకున్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికను అందుకున్నారు. విధి నిర్వహణలో దక్షిత, అంకితభావం, కృషికి అందించే ఈ మెరిటోరియస్ అవార్డును అల్లాజి ఐదోసారి అందుకోవడం విశేషం. హౌసింగ్ శాఖ అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## దేశ సమైక్యత, సమగ్రతకు రాజ్యాంగం దోహదం

- సామల సందీప్ రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరణ, యువతలో దేశభక్తి స్ఫూర్తి పెంపొందింపు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26):** దేశ సమైక్యత సమగ్రతకు రాజ్యాంగం దోహదపడుతుందని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి అన్నారు. సోమవారం ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని పలు గ్రామాలు, కాలనీలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సందీప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడికి తన హక్కులు, బాధ్యతలను గుర్తు చేసే రోజు అని అన్నారు. దేశభక్తి, సమానత్వం, సామాజిక బాధ్యతలపై యువతలో అవగాహన పెంపొందించడం ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యువజన సంఘాల నాయకులు, కాలనీ వాసులు, మహిళలు, ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీం ఎస్.ఎస్.ఆర్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గ్రంథాలయానికి రాజ్యాంగం పుస్తకాల బహుకరణ



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి 26):** ఘట్‌కేసర్ సర్కిల్– డివిజన్ పరిధిలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాల లో 77వ గణతంత్రం దినోత్సవం వేడుకల సందర్భంగా స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పాఠశాల గ్రంథాలయానికి భారత రాజ్యాంగం పుస్తకాలు, స్కూల్ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి తో పాటు మిని రాజ్యాంగం పుస్తకాల బహుకరించారు. అలాగే వివిధ క్రీడలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్మారెడ్డి, స్థానిక నాయకులు పడిగెం వెంకటేశ్వర రావు, స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, ప్రధానోపాధ్యాయుడు దాసు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసుపై ఎగరని జాతీయ జెండా



**కొడంగల్, మేజర్ న్యూస్ ( జనవరి 26 ):** కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లి పోస్ట్ ఆఫీసులో గణతంత్ర దినోత్సవం వేళ అధికారులు జాతీయ జెండాను ఎగరవేయడం మరిచారు. సోమవారం సెలవు దినం కావడంతో పెద్దసారు ఆఫీసుకు రాలేదని తెలిసింది. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయి వివాదానికి దారి తీస్తుండటంతో మొక్కుబడిగా సిబ్బంది ద్వారా తిరిగ్గా మధ్యాహ్న సమయంలో జెండాను ఎగరవేసినట్లు సమాచారం.

## ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మోక్షద్రీతి పేరు నమోదు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి 26):** నగరంలోని భారతీయ విద్యా భవన్ వేదికగా సుమన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని నృత్యంలో అసాధారణ ప్రతిభను చాటిన మోక్షద్రీతి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదు అయింది . ఘట్ కేసర్ సర్కిల్ ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన నృత్య కళాకారిణి మోక్షద్రీతి శాయతతో పాటు భావవ్యక్తీకరణలోనూ అద్భుత ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులు, న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, జాతీయ పర్యావరణ ద్రోణాచార్య అవార్డు గ్రహిత, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్యూరీ సభ్యులు టీ.వీ. అశోక్ కుమార్ మోక్షదృతికి మెమెంటోతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. నృత్యంలో ఆమె చూపిన క్రమశిక్షణ, లయ, భావప్రకటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని వారు ప్రశంసించారు.మోక్షద్రీతి భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాట్య గురువు ఝాన్సీ రామ్ తో పాటు అకాడమి ప్రతినిధులు, కళాభిమానులు పాల్గొని నృత్య కళాకారిణిమోక్షద్రీతిని ఘనంగా సన్మానించారు.

## ఎన్ఎఫ్ సి నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి 26):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఘట్కేసర్ సర్కిల్– డివిజన్ ఎన్ఎఫ్ సి నగర్ చౌరస్తాలో జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఎగురవేశారు.మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులువేముల మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, మెదబోయిన వెంకటేష్ ముదిరాజ్, రూప్ సింగ్ నాయక్, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, కొంతం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశాంతి పరిరక్షణే ధ్యేయంగా అంకిత సేవలు

### ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్న శామీర్‌పేట సీఐ శ్రీనాథ్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 26):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాశాంతి, భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు చట్ట అమలులో అంకితభావంతో విధులు నిర్వహించినందుకు గాను శామీర్‌పేట పోలీస్ స్టేషన్ సీఐ ఎస్. శ్రీనాథ్ ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, డీసీపీ శ్రీధర్ తో కలిసి సీఐ శ్రీనాథ్‌కు ప్రశంస పత్రాన్ని అందజేసి, ఆయన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా మరింత సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పోలీసింగ్ అందించేందుకు ఇదే నిబద్ధతతో కొనసాగాలని సూచించారు.

## ఆపదలో ఉన్న తోటి వారికి సాయం

### మాజీ సర్పంచ్ జాం రవి దావీదు కుటుంబానికి ఆర్థిక సాయం



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 26):** ఆపదలో ఉన్న తోటి వారికి సాయం చేయడం మానవ ధర్మమని మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి అన్నారు. సోమవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన దావీదు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జాం రవి దావీదు పార్థివ దేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దావీదు అంత్యక్రియల కోసం రూ.10,000 నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే నిజమైన సేవ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.